Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

మనకు లభించే చిన్న అవకాశాలే భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని చేరుస్తాయి
– బెంజమిన్ ఫ్రాంక్లిన్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 113 | ఆదివారం 28 సెప్టెంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ



**హైదరాబాద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** తెలంగాణలో గత పదేళ్లలో టూరిజం పాలసీ లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్‌కి సిఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంలో సేవలు అందిస్తున్న పలువురికి అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో నూతన టూరిజం పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. "గోల్కొండ, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ పర్యాటక స్థలాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్, టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సాహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. హైదరాబాద్‌లో రక్షణ, శాంతి భద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలోనూ.. ప్రపంచ సుందరీమణుల పోటీలను విజయవంతంగా నిర్వహించాం" అని సిఎం రేవంత్ అన్నారు.

## డీఎస్పీ.. పంచరు షాపు నడుపుకునే వ్యక్తి కూతురు



**వరంగల్- - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి గ్రామానికి చెందిన మౌనిక జీవితం చిన్నప్పటి నుంచి కష్టాలతోనే సాగింది. కూలీ పనులు చేసే తల్లి సరోజ, చిన్న పంక్చర్ షాపుతో కుటుంబాన్ని నెట్టుకొచ్చిన తండ్రి సమ్మయ్య.. ఇద్దరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమించేవారు. ఆర్థిక పరిస్థితి ఎంత కఠినంగా ఉన్నా.. వారు కూతురు చదువును మాత్రం ఆపలేదు. వారి త్యాగాలు, కలలని చూసి మౌనిక ప్రభుత్వ కొలువు సంపాదించి.. తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని చిన్నప్పుడే నిర్ణయించుకుంది. 2020లో డిగ్రీ పూర్తి చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా ఉద్యోగ సాధనపై ఫోకస్ పెట్టింది. కోచింగ్ సెంటర్లకు భారీ ఫీజులు కట్టే పరిస్థితి లేకపోవడంతో..

2లో

# మహా ప్రళయం



2లో

- మహా నగరాన్ని కమ్మేసిన ప్రకృతి విపత్తు
- హైదరాబాద్‌లో మూసీ ఉగ్రరూపం
- జలదిగ్బంధంలో ఎంజీబీఎస్
- స్తంభించిన జనజీవనం
- అప్రమత్తమైన యంత్రాంగం
- లోతట్టు ప్రాంతాల ప్రజలకు పలు చోట్ల పునరావాసం
- కొనసాగుతున్న సహాయక చర్యలు

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:**

మహానగరాన్ని ప్రకృతి విపత్తు కమ్మేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, చారిత్రక మూసీ నది దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) గేట్లను తెరవడంతో, నగరంలోకి వరద నీరు వేగంగా ప్రవేశించింది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఏకంగా 13 అడుగుల ఎత్తులో ప్రవహిస్తుండటం ఈ పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ మహా ప్రవాహం కారణంగా నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి, దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మూసీ వరద ఉధృతికి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) పూర్తిగా నీట మునిగింది. దీంతో బస్ స్టాండ్ జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. శుక్రవారం అర్ధరాత్రి వేళ వరద నీరు ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి చేరడంతో, టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌కు వెళ్లే రెండు ప్రధాన బ్రిడ్జిలు నీట మునగడం పరిస్థితి తీవ్రంగా మారింది. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అధికారికంగా ఈ మూసివేతను ప్రకటించారు. వరద ఎంజీబీఎస్‌లోకి చేరిన తక్షణమే, డీఆర్ఎఫ్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన స్పందించారు. డీఎఫ్ఓ యజ్ఞ నారాయణ, ఎస్ఎఫ్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, సిబ్బంది తాళ్ల సాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన ఎంజీబీఎస్ చరిత్రలో అరుదైనదిగా నిలిచింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, ఎంజీబీఎస్ నుంచి బయలుదేరే బస్సులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి సంస్థ మళ్లించారు. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి.

## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

2లో

## కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ ఇళ్లు సాకారం

**- మంత్రి కోమటిరెడ్డి**



**నల్గొండ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** తేలకంటిగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశం కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేశారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇవాళ నాకు అపూర్వ స్వాగతం పలికారు.

2లో

## బాధితులకు అండగా నిలవండి

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



**విజయవాడ-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** హైదరాబాద్ నగరంలోనూ, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ వరదతో ఎం.జి. బస్టాండ్, పరిసరాలు నీట మునిగాయని తెలిసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు మొదలుపెట్టాయి. ప్రభుత్వ సూచనలను, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచిస్తున్నాను. వరద బాధితులకు ధైర్యం చెప్పి, వారికి అవసరమైన ఆహార అందించే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఇప్పటికే దిశానిర్దేశం చేయడమైనదని అయన వెల్లడించారు.

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## 2030 నాటికి 6జీ సేవలు: చంద్రబాబు

**అమరావతి- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** భారతీయులు ప్రపంచంలోనే శక్తివంతంగా మారారని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలో అద్భుత ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. బీఎస్ఎన్ఎల్ శక్తివంతమైన వ్యవస్థగా మారిందని, 2030లో 6జీ సేవలు వస్తాయని, ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ప్రధాని మోడీ ముందు చూపుతోనే సంస్కరణలు వచ్చాయని తెలిపారు.

## మూసీ నది ఉధృతిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ



**హైదరాబాద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ వర్షాల నేపథ్యంలో మూసీ నది ఉధృతిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా నది పరివాహక ప్రాంతాల పరిస్థితులను అడిగి తెలుసుకోవడం, ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం కోసం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ప్రజల భద్రత, తక్షణ చర్యలు తీసుకోవడం ముఖ్య ప్రాధాన్యతగా అని సూచించారు.

## సర్వభూపాల వాహనంపై మలయప్ప



**తిరుమల - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సర్వభూపాల వాహనంపై శ్రీ బకాసుర వధ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

**సర్వభూపాల వాహనం - యశోప్రాప్తి**

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్కృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని ఈ వాహనసేవ నుంచి గ్రహించవచ్చు.

వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ శ్రీబీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహా ప్రళయం

మొదటి పేజీ తరువాయి

వరంగల్, హన్మకొండ వైపు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి, సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపు వెళ్లేవి ఎల్బీనగర్ నుంచి, మహబూబ్‌నగర్, కర్నూల్, బెంగళూరు వైపు వెళ్లేవి ఆరాంఘర్ నుంచి తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నాయి. ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావొద్దని టీజీఎస్‌ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.

**ప్రాణాల కాపాడిన రెస్క్యూ బృందాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్ విభాగాల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 1000 మందికి పైగా ప్రజలను అధికారులు తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. ? పురానాపూల్ శివాలయంలో వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు ఆలయ సిబ్బందిని కాపాడేందుకు హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. నీటి ప్రవాహం పెరగడంతో ఆపరేషన్‌కు అంతరాయం ఏర్పడింది. శివాలయం పైనే పూజారి కుటుంబం ఉండిపోగా, వారికి టిఫిన్స్ భోజనాలు అందించారు.

- ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సర్వీస్ రోడ్డుపై కూడా వరద బీభత్సం కనిపించింది. ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తడంతో నార్సింగి ? మంచిరేవుల మధ్య సర్వీసు రోడ్డుపై వరద పారింది. బారికేడ్లు పెట్టినా పట్టించుకోకుండా ఆటో ట్రాలీలో రోడ్డు దాటేందుకు ప్రయత్నించిన డ్రైవర్, అందులోని నలుగురిని హైడ్రా ఆఖీఈ బృందాలు రాత్రివేళ సురక్షితంగా కాపాడాయి.
- చాదర్‌ఘాట్ వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చిన్న బ్రిడ్జి మూసివేయడంతో, పెద్ద బ్రిడ్జి పైనుంచి వాహనాలు రాకపోకలు కొనసాగించాయి. అంబర్‌పేట్ ? దిల్‌సుఖ్‌నగర్ రహదారి పూర్తిగా మూసివేశారు.

**పునరావాస కేంద్రాల్లో బాధితులు**

వరద ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు.

పునరావాస కేంద్రాల వివరాలు:

- శంకర్ నగర్ ప్రాంతంలోని దాదాపు 500 మంది నిర్వాసితులు షాజాదీ మసీదులో వసతి పొందుతున్నారు.
- మలక్‌పేట్ సర్కిల్‌లోని మూసానగర్ కమ్యూనిటీ హాల్ లో 150 మంది వసతి పొందుతున్నారు.
- దుర్గా నగర్, అంబేద్కర్ నగర్ నిర్వాసితులు (దాదాపు 45 కుటుంబాలు) మూసారాంబాగ్ వంతెనకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసతి పొందుతున్నారు.
- కృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్‌కు 32 మందిని తరలించి ఆహారపదార్థాలు అందిస్తున్నారు.
- భూ లక్ష్మి ఆలయం నుంచి 55 మందిని గోడే-కి-ఖబర్ కమ్యూనిటీ హాల్‌కు తరలించారు.

ఈ కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బతుకమ్మ, దసరా పండుగలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది.

**మంజీరా, గోదావరి హెచ్చరికలు**

- మంజీరా నది మహోగ్రరూపం దాల్చింది. ఏడు పాయల ఆలయం వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది, వరద ఆలయం పైకప్పును తాకుతోంది. దీంతో ఆలయం వద్దకు ఎవరూ రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఉధృతికి ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. మంజీరా బ్యారేజీకి భారీగా వరద నీరు చేరడంతో 1.20 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.
- భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 46.60 అడుగులకు చేరింది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నీటిమట్టం 48 అడుగులకు చేరితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.
- యాదాద్రి జిల్లాలో కూడా మూసీ ఆగ్రహం కనిపించింది. జూలూరు ? రుద్రవెల్లి వద్ద వంతెనపైగానే వరద ప్రవహించడంతో పోచంపల్లి ? బీబీనగర్ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ప్రాణ నష్టం జరగకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. మూసీ ఒడ్డునకు, వంతెనలకు దగ్గరగా వెళ్లవద్దని అధికారులు ప్రజలను విజ్ఞప్తి చేశారు. అయితే, కొంతమంది ప్రజలు పురానాపూల్, నయాపూల్ బ్రిడ్జిల నుంచి వరద నీటిని చూసి ఆశ్చర్యానికి లోనవడం, సెల్ ఫోన్లలో వీడియోలు తీసుకోవడం, సెల్ఫీలు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. అటువంటి ప్రమాదకర చర్యల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు, పురానాపూల్ బ్రిడ్జి పైన చిరు వ్యాపారులను కూడా పోలీసులు అనుమతించడం లేదు. వాతావరణ శాఖ రాబోయే 24 గంటల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. దీనికి తోడు, మూసీ కాలుష్యం, ముఖ్యంగా అతిక్రమణల వల్ల నది నీటి పారుదల సామర్థ్యం తగ్గిందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ వరదలపై స్పందిస్తూ, వరద బాధితులకు అండగా నిలవాలని తమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**మునిగిపోయిన ఇమ్లిబన్**

హైదరాబాద్ మహానగరాన్ని శుక్రవారం రాత్రి భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. కుండపోత వానకు నగరం అస్తవ్యస్తంగా మారింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీనది ఉగ్రరూపం దాల్చి, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) ప్రాంగణాన్ని పూర్తిగా ముంచెత్తింది. వందలాది మంది ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు గంటల తరబడి బస్టాండ్‌లోనే చిక్కుకుపోయి తీవ్ర భయాందోళనలకు, ఇబ్బందులకు గురయ్యారు. మూసీ ప్రవాహం అర్ధరాత్రి తర్వాత ఒక్కసారిగా పెరిగి, గండిపేట నుంచి నాగోల్ వరకు నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. అర్ధరాత్రి సమయంలోనే ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించి, బస్టాండ్‌లో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని పోలీసు, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ ఇళ్లు సాకారం

మొదటి పేజీ తరువాయి

ధన్యవాదాలు. ఇందిరమ్మ ఇండ్లు ముందు మీ ఊరిలోనే ఇవ్వాలని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న. స్థలంతో కలిపి ఒక్కో ఇంటికి 15లక్షలపై చిలుకు ఖర్చు చేశాం. నిజమైన పేదవారికి ఇళ్ల పట్టాలు ఇస్తుంటే..గృహ ప్రవేశాల్లో పాల్గొంటే నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. మీరు ఎంతో ఆప్యాయత చూపిస్తారు. మీ కండ్లలో నీళ్లు వస్తే..నా కండ్లలో నీళ్లు తిరుగుతాయి. మీకు ఏ కష్టం వచ్చినా నేను ఉంటా. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాది. పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టే ఇవాళ ఇందిరమ్మ ఇండ్ల కల సాకారం అయింది. ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ఏర్పాటు చేస్తున్నాం. మీరు అడిగినవి,అడగనవి అన్ని చేసుకుంటూ పోతున్న. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ లకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతున్న. ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉంటా...ఆపదలో ఉన్న వారు ఏ పార్టీ అని ఏనాడు నేను చూడలేదు. కుల,మతాలకు,రాజకీయాలకు అతీతంగా సాయం చేస్తున్నామని అన్నారు.

# డీఎస్పీ పంచరు షాపు నడుపుకునే వ్యక్తి కూతురు

మొదటి పేజీ తరువాయి

ఇంట్లోనే తన ప్రిపరేషన్ కొనసాగించింది. గ్రూప్-1 పరీక్షల కోసం రోజుకు 12 గంటలకుపైగా క్రమశిక్షణతో చదివింది. క్రమం తప్పకుండా టెస్ట్ పేపర్లు రాసి.. తన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగింది. కష్టాలు ఎన్ని వచ్చినా, లక్ష్యాన్ని వదల్లేదు.ఆ పట్టుదల ఫలించింది. తాజాగా విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో మౌనిక 315వ ర్యాంక్ సాధించింది. ఈ ర్యాంక్ ద్వారా ఆమె డీఎస్పీ గా ఎంపికైంది. తల్లిదండ్రులు ఒకప్పుడు చెమ టోడ్చి నడిపిన పంక్చర్ షాపు ముందు, ఈరో జు డీఎస్పీగా నిలబడ్డ కూతురి విజయాన్ని చూసి వారి కళ్లలో ఆనందభాష్పాలు మెరి శాయి. మౌనిక గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాదు.. అనేక పేద, మధ్యతరగతి యువతకు స్ఫూర్తి. శ్రమను ఆయుధంగా మార్చుకుంటే విజయమే నీ సొంతం అవు తుంది అని తన జీవితం ద్వారా నిరూపిం చింది మౌనిక. గ్రామమంతా ఆమెను అభి నందిస్తారు. అందరూ గొప్ప కూతుర్ని కన్నారు అంటుంటే మౌనిక తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

# చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి : హైకోర్టు

**హైదరాబాస్ద్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించిన కోర్టు ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మాత్రమే ఉండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలిపారు.

# శాసనమండలి నిరవధిక వాయిదా

**విజయవాడ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** శాసనమండలి సమావేశాలు శుక్రవారం ముగిశాయి. విద్య, ఉద్యోగ నియామకాలు, వ్యవసాయం వంటి కీలక రంగాలకు సంబంధించిన ఆరు ముఖ్యమైన బిల్లులకు సభ ఆమోదం తెలిపిన అనంతరం, ఛైర్మన్ మోషేన్ రాజు మండలిని నిరవధికంగా వాయిదా వేశారు.రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన బిల్లుకు మండలి ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం, ఏపీ వర్సిటీల సవరణ బిల్లులకు కూడా సభ ఆమోదం లభించింది. ఈ చట్టాల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థల పర్యవేక్షణ మరింత పటిష్టం కానుంది.ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లు కూడా ఆమోదం పొందింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, వేతనాల చెల్లింపులో మరింత పారదర్శకత తీసుకురావడమే ఈ బిల్లు లక్ష్యం. ఈ చట్ట సవరణలో భాగంగా, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయి మైనేనిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదనకు మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.వ్యవసాయ, ఆర్థిక రంగాలకు సంబంధించి కూడా మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చే ప్రక్రియను సరళతరం చేసే బిల్లుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ఏపీ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణ బిల్లు-2025ను కూడా సభ ఆమోదించింది. సామాజిక సంస్కరణలో భాగంగా సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చట్టాల నుంచి 'కుష్టు వ్యాధి' అనే పదాన్ని తొలగించే సవరణకు కూడా మండలి ఆమోదం తెలిపింది. ఈ కీలక బిల్లుల ఆమోదం అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడింది.

**వైసీపీ నేతల ఆందోళన**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. మండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు అవమానం జరిగిందంటూ ప్రతిపక్ష వైసీపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. "సభాపతికి ప్రోటోకాల్ పాటించారా?" అంటూ ప్రశ్నించిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ ఘటనతో మండలిలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.ఈ ఉదయం మండలి సమావేశాలు ప్రారంభం కాకముందు, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. చట్టసభలను, రాజ్యాంగబద్ధమైన పదవులను గౌరవించాలని తాము కోరుతున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. మండలి ఛైర్మన్‌కు జరిగిన అవమానంపై ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వ్యక్తిగత అంశం కాదని, రాజ్యాంగంతో ముడిపడిన విషయమని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు.మండలి ఛైర్మన్‌కు జరిగిన అవమానంపై అసెంబ్లీ స్పీకర్ కూడా స్పందించకపోవడం సరికాదని బొత్స అన్నారు. సంబంధిత అధికారులను పిలిచి ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ ఒక మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి పట్ల వ్యవహరించిన తీరును కూడా అందరూ చూశారని గుర్తుచేశారు. తాము సామరస్యపూర్వకంగానే ముందుకు వెళ్లాలని భావిస్తున్నామని, అయితే నిబంధనల ప్రకారం గౌరవం ఇవ్వడం, తీసుకోవడం జరగాలని ఆయన స్పష్టం చేశారు.

# బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించలేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటువంటి నష్టం జరగదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ: సిఎం రేవంత్ వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# గుట్ట దేవస్థానంకు ఎక్సలెన్సీ అవార్డ్

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 27:** అంతర్జాతీయ పర్యాటక దినోత్సవములలో భాగముగా తెలంగాణ టూరిజమ్ ఎక్సెలెన్స్ అవార్డ్ కు తొలి పుణ్యక్షేత్రముగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఎంపిక అయినది .శనివారము సా.గం 6-00లకు సంప్రదాయవేదిక శిల్పారామములో తెలంగాణ ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కార్యనిర్వహణాధికారి జి.రవి, ఐ.ఎ.ఎస్. , ఎఇ ఓ లు జూశెట్టి కృష్ణ , గజవెల్లి రఘు ఈ అవార్డును అందుకొన్నారు.ఇట్టి అవార్డుకు ఈ క్షేత్రమునకు ఎంపిక చేసినందుకు తెలంగాణ టూరిజం శాఖ వారికి ధన్యవాదములు తెలుపుతూ, ఇట్టి అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.రవి అన్నారు . యావత్ దేవస్థాన సిబ్బంది తమ సంతోషాన్ని వ్యక్తపరచారు.

# బీఆర్ఎస్ అధ్వర్యంలో చీరల పంపిణీ

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** షేక్పేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, భారస నాయకుడు జై సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, నవరాత్రి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో బతుకమ్మను తెలంగాణ బావుటాగా ఎగరేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఒక చేతిలో జొన్నకంకి, మరో చేతిలో బతుకమ్మతో రూపకల్పన చేశారు. కానీ కొంతమంది ద్రోహులు ఆ విగ్రహాన్ని మార్చి బోడి విగ్రహం చేశారు" అని శ్రవణ్ విమర్శించారు. షేక్పేట సక్కుబాయి గ్రౌండ్స్లో రేపు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వం చీరల పంపిణీ చేసినా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయలేదని, భారస ఆధ్వర్యంలో తామే చీరలు అందిస్తున్నామని అన్నారు. అలాగే, జూబ్లీహిల్స్లో చెత్త సమస్యలు, మురుగజల వ్యవస్థ లోపాలు, దెబ్బతిన్న రోడ్ల సమస్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. "కేటీఆర్ కాలంలో జీహెచ్ఎంసి అభివృద్ధి చెందింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇలాంటి వారు ఓట్లు అడగడానికి వస్తే ప్రజలు ఎదురు తిరగాలి" అని దాసోజు శ్రవణ్ అన్నారు.

# వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన భారత పారా ఆర్చర్ శీతల్ దేవి

**న్యూ ఢిల్లీ- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** సాధారణంగా విలు విద్య అంటేనే చేతులతో ప్రదర్శించేది. అలాంటి?ంది చేతులు లేకుండా భారత పారా ఆర్చర్ శీతల్ దేవి వరల్డ్ చాంపియన్ గా నిలిచింది. ప్రపంచ పారా ఆర్చరీ చాంపి సాధారణంగా విలు విద్య అంటేనే చేతులతో ప్రదర్శించేది. అలాంటి?ంది చేతులు లేకుండా భారత పారా ఆర్చర్ శీతల్ దేవి వరల్డ్ చాంపియన్ గా నిలిచింది. ప్రపంచ పారా ఆర్చరీ చాంపియన్ షిప్ లో భాగంగా మహిళల వ్యక్తిగత కాంపౌండ్ కేటగిరిలో సరికొత్త చరిత్ర సృష్టించింది. వరల్డ్ నంబర్ వన్, టర్కీకి చెందిన ఓజ్నూర్ క్యూర్ గిర్డీని 146-143 తేడాతో ఓడించి స్వర్ణం గెలుచుకుంది.దక్షిణ కొరియాలోని గ్వాన్ జూ వేదికగా శనివారం జరిగిన పోటీలో శీతల్ దేవి పసిడి గెలిచింది. చేతుల్లేకుండానే చాంపియన్ షిప్ లో స్వర్ణం సాధించిన ఆర్చర్ గా శీతల్ చరిత్రకెక్కింది. అంతేకాదు పద్దెమినిదేళ్ల వయసులో శీతల్ దేవి ఈ ఘనత సాధించింది. అంతకు ముందు.. తోమన్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ టీమ్ విభాగంలో శీతల్ దేవీ కాంస్యం గెలుచుకుంది. మరోవైపు మహిళల ఓపెన్ టీమ్ ఈవెంట్లో సరితతో కలిసి ఆమె రజత పతాకంతో సరిపెట్టుకుంది.

# డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ

**హైదరాబాద్- సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27:** భారీ వర్షాలతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలను వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అధికారులు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నారు.హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

మంజీరా నదికి పోటెత్తుతున్న వరద సంగారెడ్డి, మెదక్ జిల్లాలను మంజీరా నది వరద వణికిస్తోంది. సింగూరు, మంజీరా బ్యారేజీల నుంచి మంజీరా నదికి భారీ వరద వస్తోంది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనదుర్గా ఆలయం గత కొన్ని రోజులుగా వరద నీటిలోనే ఉంటోంది. వరద ధాటికి ఆలయం వద్ద ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. అమ్మవారి ఆలయానికి వచ్చే దారులన్నీ మూసివేశారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు నది వైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం జల దిగ్బంధంలో చిక్కుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదని, నేరపూరిత నిర్లక్ష్యమని ఆయన ఘాటుగా విమర్శించారు. వాతావరణ శాఖ ముందుగానే తీవ్ర వర్షాలు కురుస్తాయని హెచ్చరించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం అప్రమత్తంగా వ్యవహరించలేదని ఆయన మండిపడ్డారు.వరద తీవ్రతను అంచనా వేయడంలో, ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ముందుచూపు లోపం వల్లే పండుగ వేళ ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఎంజీబీఎస్ బస్టాండులో వరద నీటిలో చిక్కుకుని రాత్రంతా భయంతో గడపాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని



బతుకుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బురద రాజకీయాలను కాసేపు పక్కనపెట్టి, సహాయక చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న ప్రయాణికులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.మూసీ పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురయ్యే ప్రజలను గుర్తించి, వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర





ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## లేహ్ లో ఏం జరుగుతోంది..

లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.”ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు” అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.”సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది” అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు ‘ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు’ అన్నారు.”ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు” అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, “ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్ళాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు” అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలంకాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.”తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు”“చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం” అని జనరల్ హుడా వివరించారు.”లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం” అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే.“మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి. ఇక్కడ ఎటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవు. అంతా ఏకపక్షం, అవినీతి ఉంటాయి..లద్దాఖ్ ఆందోళనలను ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతే, వాటి ప్రభావం కశ్మీర్‌పై కూడా పడుతుందని రాహుల్ పండిత అన్నారు.”దేశ అంతర్గత, బాహ్య భద్రతలకు లద్దాఖ్ చాలా కీలకం. ఇక్కడ జరిగే పరిణామాలను కశ్మీర్ యువకులు చాలా శ్రద్ధగా చూస్తుంటారని నేను అనుకుంటున్నా. కశ్మీర్ ప్రజలు రాజకీయంగా చాలా చురుకుగా ఉంటారు. 2019లో కశ్మీర్ ప్రత్యేక హోదా రద్దు అయిన తర్వాత కశ్మీర్‌లో నిరసనలు జరుగలేదు. వారిలో కోపం అలాగే ఉండొచ్చు. అందుకే లద్దాఖ్ నిరసన ప్రదర్శనల ప్రభావం కశ్మీర్‌పై కూడా పడొచ్చు” అని రాహుల్ వివరించారు.జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడాన్ని సోనమ్ వాంగ్‌చుక్ కూడా సమర్థిస్తున్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది కాబట్టి దాన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం మొదట్లో లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ ఇవ్వాలని కోరుకుందని, కానీ ఆ తర్వాత పారిశ్రామిక లాబీ ఒత్తిడి రావడంతో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుందని సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. ఇప్పుడు ఇక్కడ కార్పొరేట్ సంస్థలకు భూమి లభిస్తోందని వాంగ్‌చుక్ ఆరోపించారులేహ్‌లో హృదయాన్ని కలిచివేసే ఘటనలు జరిగాయని, ఇవన్నీ స్వచ్ఛందంగా జరిగినవి కావని, వీటన్నింటి వెనుక ఒక కుట్ర ఉందని లద్దాక్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా అన్నారు.”ఇక్కడి వాతావరణాన్ని చెడగొట్టే వారిని మేం వదిలిపెట్టం” అని హెచ్చరించారు.లద్దాఖ్‌లో 1989 ఆగస్టు 27న ఒక పెద్ద హింస జరిగిందని, అప్పుడు కేంద్ర పాలిత ప్రాంతం హోదాను డిమాండ్ చేస్తూ నిరసనలు జరిగిన సమయంలో పోలీసు కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆయన గుర్తు చేశారు.“లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరో షెడ్యూల్ కోసం డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరాహారదీక్ష ప్రారంభించారు. లేహ్, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్‌తో చర్చలు జరుపుతున్నాం. ఈ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిల్లో కొన్ని చక్కటి ఫలితాలు కూడా వచ్చాయి” అని తెలిపింది.

# పవన్‌కు శత్రువులే... మిత్రులు



కాకినాడ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజకర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజకవర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెలపదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి విభాగాలకు మంత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ కమిటీలో స్థానిక మత్స్యకార ప్రతినిధులకు కూడా చోటు కల్పిస్తామని తాత్కాలికంగా ఆందోళనను విరమించే ప్రయత్నంచేసినా భవిష్యత్ లో ఇలా ఎన్ని రకాలుగా పవన్ కల్యాణ్ పై బురద చల్లే ప్రయత్నం జరుగుతాయని, మిత్రులుగానే ఉంటూ ఈ పనికి పాల్పడుతున్న వారిపై ఒక కన్నేసి ఉంచాలని జనసేన పార్టీ నేతలకు చెప్పారని తెలిసింది.

# తక్కువ ధరలకే కూరగాయలు



విజయవాడ, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: ఏపీ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ప్రజలతో పాటు రైతులకు ప్రయోజనం కలిగించేలా ఒక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రైతు బజార్ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఈ రైతు బజార్ల ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు ప్రజలకు తక్కువ ధరలు కూరగాయలు దొరికేలా చూడాలని భావిస్తోంది. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రైతు బజార్లను ప్రారంభించారు. ఇవి విజయవంతంగా నడిచాయి కూడా. మధ్యలో ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణ కష్టంగా మారింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ రైతు బజార్లపై దృష్టి పెట్టింది.సాధారణంగా నగరాలు, పెద్ద పట్టణాల్లోనే అప్పట్లో రైతు బజార్లను ఏర్పాటు చేశారు. ప్రతి నగరంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ విజయవంతం అయింది. అందుకే ఇప్పుడు ప్రధాన పట్టణాలతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఒక రైతు బజారు మంజూరు చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, ఆకుకూరలకు మంచి గిట్టుబాటు ధరలు రావాలంటే రైతుబజార్లే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే నగరాలు, పట్టణాల్లో రైతు బజార్లు కొనసాగుతున్నాయి. ఇకపై ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజార్ విధిగా ఉండాలన్న ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. ఇందుకు సంబంధించి సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష కూడా చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 127 రైతు బజార్లు ఉన్నాయి. కొత్తగా మరో 80 రైతు బజార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం . రైతు బజార్లు అనేవి రైతులకు, కొనుగోలుదారులకు ఉభయ తారకంగా ఉంటాయి. వినియోగదారులకు తక్కువ ధరలు కూరగాయలు దొరుకుతాయి. అందుకే వీటి సంఖ్యను పెంచాలని భావిస్తోంది ప్రభుత్వం. ఇప్పటివరకు రైతు బజార్లలో కూరగాయలు మాత్రమే విక్రయించేవారు. ఇకపై వాణిజ్య పంటలను కూడా అమ్మడానికి ప్రణాళికలు చేస్తున్నారు. దీనివల్ల రైతులకు మరింత ప్రయోజనం కలగనుంది. 1999లో ఉమ్మడి రాష్ట్రంలోనే సీఎం చంద్రబాబు రైతు బజార్లను ప్రారంభించారు. ఇప్పటికీ రైతు బజార్లు అంటే చంద్రబాబు పేరు చెబుతారు. అయితే తాజాగా కొత్త రైతు బజార్ల ఏర్పాటుపై దృష్టి పెట్టింది ప్రభుత్వం. ఆధునిక హంగులతో ఈ బజారులను ఏర్పాటు చేయనుంది.

# టీడీపీ వర్సెస్ వైసీపీ

కడప సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: నువ్వు ఒక మాటంటే.. నేను నాలుగంటా.. అన్నట్లుంది నేడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు. అనడం ఎందుకు...? అనిపించుకోవడం ఎందుకు? అన్న సామెత ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఖచ్చితంగా సరిపోతుంది. 2019 నుంచి ఇటువంటి రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో ఊపందుకున్నాయి. నాడు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్, నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ లపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు. అప్పుడు అధికారంలో ఉండబట్టి నడిచింది.. ఇప్పుడు అదే అధికారం కోల్పోయిన తర్వాత అదే పరిస్థితి వైసీపీ నేతలకు మాత్రమే కాదు పార్టీ అధినేత జగన్ కు కూడా ఎదురవుతుంది. 2024 లో వైసీపీ అధికారం కోల్పోయిన నాటి నుంచి వైఎస్ జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అని మంత్రుల నుంచి అందరూ సంబోధిస్తున్నారు. తొలిసారి మంత్రి అయిన వాళ్లు.. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారు కూడా జగన్ ను ఏకవచనంతో సంబోధించడమే కాకుండా పులివెందుల ఎమ్మెల్యే అనే మాట్లాడుతున్నారు. ఇది వైసీపీ నేతలకు కాలుతున్నట్లుంది. ఇప్పటి వరకూ భరాయిస్తూ వచ్చిన వైసీపీ నేతలు ఇక తాము కూడా ఊరుకోబోమని శాసనమండలిలో గట్టిగా చెప్పకనే చెప్పారు. ఇకపై తాము కూడా ముఖ్యమంత్రి చంద్రబాబును పులివెందుల ఎమ్మెల్యే అని, మంత్రులయినా వారి నియోజకవర్గం పేర్లు పెట్టి పిలుస్తామని గట్టిగా చెబుతున్నారు.పవన్ కల్యాణ్ ను పిఠాపురం ఎమ్మెల్యే అని, లోకేశ్ ను మంగళగిరి ఎమ్మెల్యే అనే తాము ఇక పిలుస్తామని వారు నేరుగా చెబుతున్నారు. నిన్న శాసనమండలిలో రమేష్ యాదవ్ చంద్రబాబును ఉద్దేశించి కుప్పం ఎమ్మెల్యే అని అనడంతో అధికార పార్టీ నేతలకు చిర్రెత్తుకొచ్చింది. దీనిపై అభ్యంతరాలు తెలిపారు. అయితే దీనికి సీనియర్ నేత బొత్స కూడా తమ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి అయినా పులివెందుల ఎమ్మెల్యే అని ఎందుకు అంటు?న్నారని ఎదురుదాడికి దిగారు. మొత్తం మీద జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటే.. తాము కుప్పం ఎమ్మెల్యే అని పిలుస్తామని తెగేసి చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి గౌరవం ఇవ్వాలి. అలాగే మాజీ ముఖ్యమంత్రిని పట్టుకుని ఒకసారి గెలిచిన వారు సయితం పులివెందుల ఎమ్మెల్యే అనడం అర్ధరహితమని, అవహేళన చేయడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ఏపీ రాజకీయ నేతలు హుందాగా రాజకీయం చేస్తే మంచిదని చెబుతున్నారు

**టెక్నాలజీతో ఫైట్...:** ఒకప్పుడు రాజకీయాలు ఇలా ఉండేవి కావు. అధికార, ప్రతిపక్షాల మధ్య విధానాల పరంగానే రాజకీయాలు సాగేవి. అవి అక్కడితోనే ఆగిపోయేవి. కానీ ఇప్పుడు రాజకీయాలు వ్యక్తిగత కక్షలకు దారితీస్తున్నాయి. కుటుంబ వ్యవహారాలలోకి కూడా ప్రవేశిస్తున్నాయి. నేతల నోటి వెంట నుంచి బూతులు యధావిధిగా వస్తున్నాయి. విలువలు అనేవి మంట కలిసి పోతున్నాయి. వలువలు అనేవి లేకుండా పోతున్నాయి. అలాంటి రాజకీయాలలో తెలుగు రాష్ట్రాలు ముందున్నాయి. ఇక ఏపీ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.కూటమి వర్సెస్ ఫ్యాన్ పార్టీ మధ్య రాజకీయాలు తారాస్థాయికి చేరుతున్నాయి. ప్రతిరోజు ఏపీలో ఎన్నికల వాతావరణమే కనిపిస్తోంది. పోటాపోటీగా విమర్శలు.. ప్రతి విమర్శలతో అక్కడ వాతావరణం యుద్ధ రంగాన్ని తలపిస్తోంది. ప్రస్తుతం ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ హాజరు కావడం లేదు. వాస్తవానికి అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరవుతారని వార్తలు వచ్చినప్పటికీ.. అవన్నీ నిజం కావని తేలిపోయింది. ప్రతిపక్ష హోదా లేనందున తాను అసెంబ్లీకి రాబోనని జగన్ అంటున్నారు. నిబంధనల ప్రకారం సీట్లు గెలుచుకోలేదు కాబట్టి ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తామని చంద్రబాబు అంటున్నారు. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే చంద్రబాబు జగన్మోహన్ రెడ్డికి సరికొత్త స్కెచ్ వేశారు.కృత్రిమ మేధ సాంకేతిక ప్రపంచాన్ని ఊపేస్తోంది. కృత్రిమ మేధ తోనే జగన్మోహన్ రెడ్డికి చెక్ పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఎందుకంటే ఏపీ అసెంబ్లీలో కృత్రిమ మేధా ఆధారంగా హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. కొద్దిరోజులుగా దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తోంది. డిసెంబర్లో జరిగే శీతాకాల సమావేశంలో దీనిని అందుబాటులోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. సభ్యుల హాజరు పట్టికలో సంతకం చేసి వెళ్తూ ఉండడంతో కచ్చితంగా లోపిస్తోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దుర్వినియోగానికి చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధ సహకారంతో పని చేసే కెమెరాలు సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తాయి. తద్వారా సంతకం పెట్టి వెళ్లడం కుదరదు. అన్నిటికంటే ముఖ్యంగా సభకు హాజరు కాకుండా రావడం కుదరదు. ఇది ఒక రకంగా జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందికరమైన పరిణామమని ఏపీ రాజకీయ విశ్లేష కులు అంటున్నారు. అయితే ఈ ఏఐ ఆధారిత హాజరు విషయంలో ఇంతవరకు వైసీపీ మాట్లాడలేదు. దీనిపై ఆ పార్టీ నాయకులు ఏమంటారో చూడాల్సి ఉంది.

## వైసీపీని వదలని అధికార కూటమి

విశాఖపట్టణం, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవమానాలు, శాంతిభద్రతల విఘాతం వంటి వాటిపై శాసనసభలో చర్చిస్తున్నారు. అప్పట్లో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం గురించి బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కామెంట్స్ చేశారు. దీంతో నందమూరి బాలకృష్ణ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. అప్పట్లో జరిగిన పరిణామాల గురించి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే అది వివాదంగా మారింది. అయితే శాంతి భద్రతలపై జరిగిన చర్చలో మాత్రం సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన మనసులో ఉన్న ఆవేదనను వ్యక్తపరిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు, చర్యలతో ఒక మంచి మిత్రుడు ని కోల్పోయాను అంటూ శాసనసభ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో నలంద కిషోర్ అనే వ్యక్తిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కోవిడ్ కాలంలో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్చార్జి తో పాటు విశాఖ మంత్రిని ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక పోస్టు వచ్చింది. దానిని స్నేహితులకు షేర్ చేసిన పాపానికి నలంద కిషోర్ ను అప్పట్లో పోలీసులు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టుతో నలందా కిషోర్ కృంగిపోయారు. తరువాత కరోనా సోకింది. చికిత్స పొందుతూ గుండెపోటు వచ్చి మృతి చెందారు. నిన్న శాసనసభలో శాంతిభద్ర తలపై చర్చించే క్రమంలో.. తన సన్నిహితుడు నలందా కిషోర్ ను గుర్తు చేసుకుంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భావోద్వేగంతో మాట్లాడారు. ప్రస్తుతం ఇదే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్



అనంతపురం(క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: అనంతపురం ప్రధాన కేంద్రంలో పాత ఆర్ డి ఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తలుపులకు వేసిన సీల్లను పరిశీలించిన అనంతరం సీల్ ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు ,వి. వి. ప్యాడ్ లు ఇతర ఎన్నికల సామాగ్రినిభద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి తిరిగి గోడౌన్ల తలుపులకు సీల్ చేయించారు. అనంతరం గొడౌన్ తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ గదులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనుమతి లేనిదే గొడౌన్ లోపలికి ఎవరిని కూడా అనుమతించరాదని సంబంధిత అధికారులను, సెక్యూరిటీ గార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను ప్రతి త్రైమాసానికి ఒకసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా, వర్షపు నీటి నిలువ తదితర అంశాలపై దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి తైక్వోండో మాస్టర్‌ని సన్మానించిన మున్సిపల్ కమిషనర్



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గుత్తి పట్టణములోని గుత్తి కోట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సాయి తైక్వోండో స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవానికి సంరక్షణ సమితి అ ధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం గుత్తి కోట ప్రాంతంలో ప్రతి సంవత్సరం జరుపుకోవడం అభినందనీయం అన్నారు. పురాతన కట్టాడాల సం రక్షణ అందరి బాధ్యత అన్నారు. గుత్తి కోటకు కూడా దాదాపుగా మౌర్య సామ్రాజ్యం నుండి బ్రిటిష్ వరకు చరిత్రఉందని గుత్తికోటను కూడా యూనిస్కో సంస్థ గుర్తించాలని ఈసందర్భంగా తెలిపారు.సమితి అధ్యక్షుడు విజయ భాస్కర్ మాట్లాడుతూ సమితి బాధ్యత పురాతన సంస్కృతి, సంపద,చరిత్రను కాపాడడమే ధ్యేయంగా సంరక్షణ సమితి స్థాపించిన నాటి నుండి ప్రతీ సంవత్సరం ప్రపంచ పర్యాటక దినోత్స వాలు జరుపుచున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా సాయి తైక్వోండో మాస్టర్ సాయిని గుత్తి పట్టణంలోని సామాజిక కార్యకర్త నజీర్‌ను, మున్సిపల్ సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజేంద్రకు మార్లను ఘనంగా సన్మానించిన మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాసాయి తైక్వోండో విద్యార్థుల మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థుల ప్రతిభను కమీషనర్ ప్రశంశించారు. సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు,సమితి సోషల్ మీడియా కన్వీనర్ శివ, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టమోటా లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా



మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: టమోటాల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. కురబలకోట మండలం, ముదివేడు నుంచి శనివారం మదనపల్లె టమాటా మార్కెట్టుకు టమోటాలను తీసుకు వస్తున్న ఓ ట్రాక్టర్ నీరుగట్టుపల్లె రింగ్ రోడ్డు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్లో లోడుతో ఉన్న క్రేట్లు రోడ్డు పక్కన నిలిపి ఉన్న ఆటోపై పడ్డాయి. ఆ సమయంలో ఆటోలో డ్రైవర్ కానీ, ప్రయాణీకులు ఎవరూ అందులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వ డంతో సంఘటనా స్థలానికి వెళ్లి ట్రాఫిక్ స్థంబించకుండా చర్యలు తీసుకున్నారు.

## మహిళల ఆరోగ్యమే బలమైన కుటుంబాలకు పునాది



నాయుడుపేట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: నాయుడుపేట మండలం భీమవరం గ్రామంలో శనివారం "స్వస్త్ నారి సపక్త పరివార్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహిళల ఆరోగ్యంపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ లినెలవల అమృత సరళమ్మలి మాట్లాడుతూ.. "ఆరోగ్యవంతమైన మహిళల వల్లే కుటుంబాలు బలపడతాయి. మహిళలు బలంగా ఉంటే సమాజం సుస్థిరంగా ఉంటుంది. ఈ దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమైనవి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లిభీమవరం గ్రామ ఉపసర్పంచ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,ఏఎంసీ డైరెక్టర్ గోను బాబులి మాట్లాడుతూ.. "ప్రతి మహిళ తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. చిన్న సమస్యలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్య పరీక్షలు, సమతుల్యమైన ఆహారం, శుభ్రతపై ప్రతి కుటుంబం శ్రద్ధ పెట్టాలి" అని పిలుపునిచ్చారు. డాక్టర్ శంకరయ్య మహిళలలో ఎక్కువగా కనిపించే రక్తహీనత, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు సహకారంతో ఆరోగ్య శిబిరంలో రక్తపరీక్షలు, బీపీ పరీక్షలు నిర్వహించబడ్డాయి. గ్రామంలో మహిళలు పురుషులు యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రైతు సంఘాలను బలోపేతం చేద్దాం

### మహాసభలో డిఆర్‌డిఏ పిడి నరసయ్య





గాండ్లపెంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: రైతు సంఘాలను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్‌డిఏ పిడి నర్సయ్య పేర్కొన్నారు. గాండ్లపెంట ప్రగతి మండలి సమాఖ్యలో శనివారం నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల మహాసభ కార్యక్రమానికి పిడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ రైతు సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా సేంద్రియ పద్ధతిలో రైతులు పంటలు సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే చిరుధాన్యాల పంటలను సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని పిడి తెలియజేశారు. చిన్న చిన్న వ్యవసాయ పరికరాలను రైతులకు సరఫరా చేసేందుకు సీఎంఎస్ సమస్త ద్వారా ఒక యాంత్రీకరణ షాపును ఏర్పాటు చేయనున్నట్లు పిడి తెలియజేశారు. అనంతరం మహాసభ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఈశ్వరమ్మ అధ్యక్షతన నూతన రైతు సంఘాల పాలకవర్గాన్ని సభ్యులు ఎన్నుకున్నారు. ఇందులో రైతు సంఘం అధ్యక్షురాలిగా వంకపల్లికి చెందిన సరోజమ్మ, కార్యదర్శిగా ఉషారాణి, కోశాధికారిగా నాగలక్ష్మి లను ఎన్నుకున్నట్లు ఏపీఎం సూర్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామ్మోహన్, ఏపీఎం రమణప్ప, వెంకట నారాయణ, నరసింహులు, సీసీలు రఘునాథ్, ప్రసాద్, నిర్మల, షాకీర్ మండలంలోని యానిమేటర్లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిస్తాం : తాహసిల్దార్

గాండ్లపెంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని



తాహసిల్దార్ బాబురావు పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని జీనులకుంట గ్రామంలో అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాబురావు మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా సూచించారు. గతంలో ఇక్కడ తలెత్తిన తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యను పరిష్కరించినట్లు తహసిల్దార్ తెలియజేశారు. అనంతరం ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నట్లయితే



వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు. అనంతరం తమ ఫోన్ నెంబర్లను గ్రామస్తులకు అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ సహాయకులు జాఫర్ వలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

ఎన్‌పీకుంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: మండలంలోనిగౌకనపల్లి లో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా స్వస్థ నారి - సశక్త్ పరివార్ అభియాన్ 2025 కార్యక్రమంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలు నిర్వహించి వాటి మీద అవగాహన కల్పించి తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమివుల్లా, కే నాగార్జున నాయుడు, షేక్ ఇంతియాజ్, షేక్ చిన్న బాబా ఫక్రుద్దీన్, ఎం షమీవుల్లా, చాపల ఇంతియాజ్, స్కూల్ కమిటీ చైర్మన్ ఎం మహబూబ్ బాషా, ఓ మల్లారెడ్డి, డాక్టర్ బాలాజీ నాయక్, సిహెచ్‌ఓ నాగలక్ష్మి, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఎం ఎల్ హెచ్ పి షేక్ ఇర్ఫాన్ భాష, ఆరోగ్య సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.





## ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి: డీఎస్పీ



మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాలని డి.ఎస్.పి మహేంద్ర తెలిపారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయ ఆవరణలో మదనపల్లె పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మదనపల్లిలో ఆటో డ్రైవర్లు కొందరు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలు నిర్వహిస్తున్నారని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఆటోకి తప్పనిసరిగా రికార్డులు ఉండాలని, అవి ఆటోలోనే ఉండాలన్నారు. దీంతో పాటు లైసెన్స్ తప్పనిసరి అని, ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ అడ్డదిడ్డంగా దూరడం, ఎక్కడపడితే అక్కడ ప్యాసింజర్ లను చూడగానే ఆపేయడం వలన తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కావున ఓ పద్ధతి ప్రకారం నిర్దేశించిన ప్రదేశాల్లోనే ఆటోను నిలపాలని, ప్యాసింజర్లతో మర్యాద కరంగా నడుచుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కానీ, ఎంవీఐ అధికారులు కానీ రికార్డులు అడిగినప్పుడు చూపించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ తగదని, పరిమితికి మించి ప్యాసింజర్లను ఆటోలో కూర్చోబెట్టకూడదని, లౌడ్ స్పీకర్లు పెట్టకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు వేయించండి



గాండ్లపెంట, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గాలికుంటు వ్యాధి నివారణకు మండలంలోని పాడి రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకోవాల్సిందిగా మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు సూచించారు. ఈ మేరకు పశువైద్యాధికారి శనివారం మండలంలోని కటారుపల్లి, క్రాస్, గజ్జల వాళ్ల పల్లి, మలమీద పల్లి, కోటూరు, సింగాని వారి పల్లి, వద్దిరెడ్డిపల్లి తదితరు గ్రామాల్లో పెద్ద పశువులకు టీకాలు వేశారు. పై గ్రామాల్లోని దాదాపు 320 పెద్ద పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి తెలిపారు.

### సంస్కృతి సాంప్రదాయాల

## సమాహారం శిల్పారామం



అనంతపురం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: అనంతపురంలోని స్థానిక శిల్పారామంలో దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అనంతపురం శిల్పారామం పరిపాలనాధికారి పి. శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం నాడు నృత్య గురువు రమేష్, హైందవి డాన్స్ అకాడమీ, వారి బృందంచే క్లాసికల్ నృత్య ప్రదర్శనలు. ఉంటాయి అని తెలిపారు.బుధవారం నాడు సంరక్షిత బృందం చే క్లాసికల్, జానపదం నృత్య ప్రదర్శనలు నిర్వహించబడునని గురువారం నాడు నృత్య గురువు సంధ్యమూర్తి నృత్య కళా నిలయం, అనంతపురం వారి బృందం చే భరతనాట్య నృత్య ప్రదర్శనలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు పై తెలిపిన తేదీలలో సాయంత్రం 05:30 గంటల నుంచి 07:30 గంటల వరకు నిర్వహించబడునని కావున అనంతపురం పట్టణ పుర ప్రజలు ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరై జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు

# దుర్గమ్మ ఆశీస్సులతో అభివృద్ధి దిశగా ఏపీ

## అమ్మవారి కృపాకటాక్షాలతో అనంతపురాన్ని అభివృద్ధి చేస్తా

## జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపిస్తున్నారని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ దుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సన్నిహితులతో కలిసి శనివారం తెల్లవారుజామున శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఎదుట ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

# మదనపల్లెలో వ్యాపారి అదృశ్యంపై కలకలం

## హంద్రీనీవా కాలువగట్టుపై ద్విచక్రవాహనం - గాలింపు చేపట్టిన పోలీసులు







మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: మదనపల్లెలో ఓ వ్యాపారి అదృశ్యంపై కలకలం రేగుతోంది. మదనపల్లె కమ్మగడ్డవీధి ఎక్స్టెన్షన్‌లో నివాసముంటున్న శ్రీకాంత్ (54) స్థానిక చిత్తూరు బస్టాండులో గాయత్రి మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్యగాయత్రి, ఇద్దరు కుమారులున్నారు. కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్నాడు. వారం రోజుల్లో చిన్న కుమారుడి వివాహం జరగాల్సి ఉంది. దీంతో మెడికల్ స్టోర్ ను సైతం అమ్మకానికి పెట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఒత్తిడి తట్టుకోలేక మీఅమ్మను బాగా చూసుకోండి.. నేను ఒత్తిడి భరించలేకున్నాను అంటూ కుమారుల సెల్ ఫోన్లకు మెసేజ్ లు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా శుక్రవారం రాత్రి ఇంటికి వెళ్లలేదు. శనివారం ఉదయం శ్రీకాంత్ బైకు బెంగళూరు రోడ్డు, చిప్పిలి హంద్రీనీవా కాలవగట్టుపై ఉండడంతో నీటిలో ఏమైనా పడిపోయాడా..?లేక బైక్‌ను అక్కడ వదలి పెట్టి ఎక్కడికైనా వెళ్లాడా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీకాంత్ కోసం పోలీసులు, కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. తాలూకా పోలీసులు హంద్రీనీవా కాలువలో సైతం గాలించారు. ఎక్కడా ఆచూకి లభ్యం కాలేదు. దీంతో శ్రీకాంత్ అదృశ్యం పై మిస్టరీ వీడలేదు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# చౌడేశ్వరి వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల మహాసభ



తనకల్లు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: శ్రీ సత్య సాయి జిల్లా మండల్ కేంద్రంలో చౌడేశ్వరి వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల వార్షికోత్సవంలో ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ తోట్లి రెడ్డి శేఖర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. హాజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్ కేన్ నరసయ్య మాట్లాడుతూ 2025-2026 కార్యచరణ ప్రణాళికలో భాగంగా రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని పంటలు వేసే విధంగా ప్రోత్సహించటంఙ రైతులకు రుణాలు మరియు రికవరీ చేయడం. ఎఫ్ పి జి సంఘాలు సక్రమంగా సమావేశాలు జరగాలి మరియు పుస్తక నిర్వహణ చేయాలి. ఎఫ్ పి జి సంఘాల్లో లేని సభ్యులను చేర్పించడం 5. రైతులు ఎఫ్ పీసీ నందు ఐ ఎఫ్ సి పై అవగాహన కల్పించండి. పీడీ చెప్పడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన డి పి ఎం ల్ హెచ్ రామ్మోహన్ సి ఎం స్ వృత్తి సంస్థ గోపినాథ్ ఏసీ రవీంద్ర ఏపీఎం జయంతి, ఏపీఎం రమణప్ప, ఏలేసీ మునెప్ప, ఎఫ్ పి ఓ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి. మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ ఆదర్శ రైతు సి ఆర్ పల్లి విజయకుమార్ రెడ్డికి చిరు సన్మానం చేయడం జరిగింది. సి సిలు, అకౌంటెంట్, ఆర్ ఎం లు, బి ఓ డి మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్స్ ఇండక్షన్ ప్రోగ్రాం






అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం సెప్టెంబర్ 27: అన్నమయ్య జిల్లా సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కెరియర్ గైడెన్స్ కోసం ప్రత్యేక ఇండక్షన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్. మహేష్ పవన్ సాతవల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని హాజరైనవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంబీఏ విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కాదు, అది భవిష్యత్తుకు మార్గదర్శకం. మేనేజ్మెంట్ కోర్సు ద్వారా లీడర్‌షిప్, సమస్యల పరిష్కారం, వ్యాపార అవగాహన, టీమ్ వర్క్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. భవిష్యత్తు కెరీర్‌లో విజయానికి ఇవి కీలకం" అని పేర్కొన్నారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ ఇండక్షన్ ప్రోగ్రాం లక్ష్యం విద్యార్థులలోఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారిని కోర్సు నిర్మాణం, అకడమిక్ షెడ్యూల్, ఇంటర్న్‌షిప్స్, పరిశ్రమ అవకాశాలపై అవగాహన కల్పించడం. విద్యార్థులు క్లాస్‌రూమ్ లెర్నింగ్‌తో పాటు ప్రాక్టికల్ అనుభవం పొందాలి" అని సూచించారు.ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ, "నేటి మేనేజ్మెంట్ విద్యార్థులు కేవలం పుస్తకాల చదువుతో ఆగిపోకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీస్, డిజిటల్ టూల్స్ వాడకం, ఆంత్రప్రెన్యూర్‌షిప్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. కళాశాల తరఫున వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇండస్ట్రియల్ విజిట్స్, లైవ్ ప్రాజెక్టులు అందుబాటులో ఉంటాయి" అని వివరించారు.సీనియర్ ప్రొఫెసర్లు విద్యార్థులను ప్రేరేపిస్తూ, మేనేజ్మెంట్ కోర్సును కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగ పడే విధంగా వినియోగించుకోవాలని సూచించారు. సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, స్టార్టప్ ఐడియాస్, కొత్త ఆవిష్కరణలు, వ్యక్తిత్వ వికాసంలో అవకాశాలను వినియోగించుకోవాలని కొత్త విద్యార్థులకు సూచించారు. రిసోర్స్ పర్సన్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గాండ్లపెంటను యోగివేమన మండలంగా ప్రకటించాలి

- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: శ్రీ సత్య సాయి జిల్లా గాండ్లపెంట మండలాన్ని యోగివేమన మండలంగా ప్రకటించాలని శనివారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ మండలంలో ప్రఖ్యాత ప్రజాకవి యోగివేమన జీవ సమాధి ఉందన్నారు. అలాగే ఏపీ టూరిజం హరిత రిసార్ట్ కూడా నిర్మించిందని, అంతటి ప్రాముఖ్యత గల స్థానంలో ఏదైతే గాండ్లపెంట అన్న పదానికి ఉన్న వ్యతిరేకార్థం కారణంగా ఆ మండలాన్ని యోగి వేమన మండలంగా మార్చాలని స్థానికులు మరియు మండల ప్రజలు తన దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఆ మండల ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ ప్రస్తావనను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

## భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన భర్త అరెస్ట్



మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: భార్యపై సల.. సలా.. కాలే సాంబారు పోసి హత్యాయత్నానికి పాల్పడిన భర్తను శనివారం మదనపల్లె రెండో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ రాజారెడ్డి కథనం మేరకు.. స్థానిక కురవంకకు చెందిన రామాంజులు భార్య భారతి ప్రభుత్వ ఆసుపత్రి లో డైట్ కాంట్రాక్టర్ వీరభద్ర వద్ద పనిచేస్తోంది. కాగా ఈ నెల 24న సాయంత్రం భారతి (25) స్థానిక జిల్లా ఆస్పత్రి వద్ద రోగులకు అన్నం వడ్డించేందుకు అన్నీ సిద్దం చేసుకుంటుండగా రామాంజులు అక్కడికి వెళ్లాడు. భార్య తో గొడవ పెట్టుకుని, ఆవేశంతో కాలుతున్న సాంబారు భార్యపై పోసేశాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని స్థానికులు అదే ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## మదనపల్లెలో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మదనపల్లె, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు, మదనపల్లె తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని కొండామర్రిపల్లి పంచాయతీ, తట్టివారిపల్లెకు చెందిన శేషయ్య కుమారుడు వి.నాగేంద్ర (37) కుటుంబ సమస్యలతో ఇంట్లో గొడవ పడ్డాడు. దీంతో క్షణికావేశంలో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామా అనంతరం పోస్టు మార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

## పోషణ ట్రాకర్ యాప్‌లో హాజరు శాతం పెట్టని వారిపై చర్యలు: పిడి ప్రమీల



పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ ట్రాకర్ యాప్‌లో హాజరు శాతం పెట్టని వారిపై చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ పిడి ప్రమీల తెలిపారు. ఆమె పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పీ డి ప్రమీల మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రం ప్రారంభించిన వెంటనే పోషణ ట్రాకర్ ఆప్ లో హాజరు పెట్టాలని అలా చేయని యెడల చర్యలు తీసుకోబడుతాయని పిల్లలకు బరువులు, ఎత్తు లు కచ్చితంగా బీసీ వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని, తప్పు లు ఉన్నట్లు అయితే సూపర్వైజర్ తో సరిచేయించుకోవాలని, అప్ లో ఎలా చూసుకోవాలా అనేది కార్యకర్తల చేత మొబైల్ లో ఓపెన్ చేయించి చూపించారు. ప్రతి కేంద్రం లో మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలని ప్రతి కేంద్రం లో నీళ్లు, కరెంట్, టాయిలెట్ అంతే కాక కేంద్రాల ముందు మునగ,పాల కూర, పొనగంటి, బచ్చలి, కూరను ఖచ్చితంగా పెంచాలని తెలిపారు. స్థలం లేనివారు అదే భవనంలో ఉన్నవారు కుండీలల్లో పెంచాలని వంట చేసేటప్పుడు వచ్చే వేస్ట్ అంతా మొక్కలకు వేయాలని తెలిపారు. అనంతరం వనం - మనం కార్యక్రమం కింద కార్యాలయం ముందు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ప్రాజెక్టు సి డి పి ఓ ఈ జయంతి ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, పుష్ప, భారతి ,రజిత, అంగన్వాడి కార్యకర్తలు ఉషా, నాగమణి, సుజాత ,పద్మకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## విష్ణువర్ధన్‌కు లా డిగ్రీ పట్టా అందజేత





రాయచోటి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం టి.సుండుపల్లి మండలం గుండ్లపల్లి గ్రామం బిఎంపల్లికి చెందిన పూసపాటి వెంకటరమణ తనయుడు పూసపాటి విష్ణువర్ధన్‌కి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న అనంత లా కాలేజీ నుండి లా డిగ్రీని శనివారం తిరుపతి మూడవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ గురునాథ్ మరియు ఐదవ అడిషనల్ జడ్జి శ్రీ జి రామ్ గోపాల్ గా చేతుల మీదుగా అందుకోవడం జరిగింది లాడిగ్రీ పూర్తిచేసి ఉన్నతాధికారుల నుండి పట్టా తీసుకోవడంతో చాలా సంతోషంగా ఉందని విద్యార్థి అన్నారు అంతే కాకుండా విద్యార్థికి లా డిగ్రీ పట్టా రావడంతో తల్లిదండ్రులు సంతోషానికి అవధులు లేవు దీంతో లా డిగ్రీ పొందిన విద్యార్థి కుటుంబ సభ్యులతోపాటు తోటి సిబ్బందికి అభినందనలు తెలిపారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in


రైతుల వెన్నెముక విరుస్తున్న

# కూటమి పాలన

- గిట్టుబాటు ధరలు లేక నష్టాల్లో రైతులు: జడ్పిటిసి
- వ్యవసాయ కేంద్రాల వద్ద ఎరువులు, విత్తనాలు కోసం ఎదురుచూపులు



పెళ్లకూరు, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేయకపోతే రైతులు పూర్తిగా కుంగిపోతారని పెళ్లకూరు జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన వ్యవసాయ స్థాయి సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం, అవసరమైన విత్తనాలు, ఎరువులు (యూరియా, పాస్పేట్), పురుగుమందులు సమయానికి అందించకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. "వైసీపీ ప్రభుత్వంలో బస్తా దాన్యం రూ.2000–2500 మధ్య కొనుగోలు చేయబడేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రైతు రక్తం, చెమటతో పండించిన బస్తా దాన్యం కేవలం రూ.1150కి కొంటున్నారు. ఇది రైతు వెన్నెముకను విరిచే దారుణ నిర్ణయం" అని ఆమె ధ్వజమెత్తారు. పెళ్లకూరు మండల పరిధిలో 12 రైతు భరోసా కేంద్రాలు, 3 సహకార సంఘాల గోదాంలు వాడుకలో లేకపోవడం రైతుల సమస్యలను మరింత పెంచిందని ప్రిస్కిల్లా పేర్కొన్నారు. "20 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతున్న ఈ మండలంలో, ప్రస్తుత సీజన్‌లో 4 వేల ఎకరాల్లో ఏల్దిపాయల సాగు సాగుతోంది. అయితే వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందక రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "దేశానికి వెన్నెముక రైతులే%ా% కానీ ఈ కూటమి పాలనలో రైతుల వెన్నెముకనే విరుస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సరఫరా చేయడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. లేకపోతే రైతులు ఆత్మహత్యల బాట పట్టే పరిస్థితి తలెత్తుతుంది" అని నన్నం ప్రిస్కిల్లా కోరుకున్నారు.

# పెండింగ్ కేసులు తగ్గించాలి

- పోలీసు అధికారులతో జరిగిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్




పుట్టపర్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు గట్టిగా పని చేస్తూ పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ అధికారులకు తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు,లాంగ్ పెండింగ్ కేసులు అరెస్ట్ పెండింగ్, బి ఎన్ ఎస్ ఎస్, పోక్సో కేసులు, గంజాయి ,మహిళలు, బాలికలపై జరిగిన అఘాయిత్యాలు, హత్యలు అత్యాయత్నాలు, శారీరక సంబంధించిన నేరాలు ,ఇన్వెస్టిగేషన్ గ్యాంబ్లింగ్, యూఐ కేసులు ,కొత్త చట్టాలు ఇట్సో కేసులు వంటి వాటిపై ఎస్పీ సమీక్షించారు,ప్రతి కేసు వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ ఎస్ లో నమోదు చేయాలన్నారు,గ్రేవ్ ప్రాపర్టీ కేసులు, హత్య కేసుల గురించి ఆరా తీశారు. కేసుల చేధన కు టెక్నాలజీ ఉపయోగించాలన్నారు,రౌడీ షీటర్స్ కదలికలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. హత్యలు, అత్యాచారాలు, నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని నిర్దేశిత గడువు లోపు పూర్తి చేసి చార్జ్ సీట్ దాగాలు చేయాలని ఆదేశించారు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు, జూదం, గంజాయి, మట్కా, అక్రమమద్యం అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపే విధంగా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాముఖ్యత ఉన్న కేసులను డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐల వారిగా విభజించి కోర్టులలో త్వరత గతిన నిందితులకు శిక్షలు పడేందుకు కృషి చేయాలన్నారు,ముఖ్యంగా నేషనల్ హైవే, స్టేట్ హైవేలలో రాంగ్ రూట్, రాంగ్ పార్కింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, నో హెల్మెట్ డ్రైవింగ్ చేసేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,రాత్రివేళలో గస్తీలు పెంచి చోరీలు అరికట్టే విధంగా చూడాలన్నారు,గస్తీలు తిరిగేటప్పుడు మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలిముద్రలను సేకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు, అందరూ సమిష్టిగా పనిచేసి జిల్లాలో నేరాల నియంత్రణకు గట్టిగా పని చేయాలని సూచించారు, ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు, డిసిఆర్బి సి ఐ శ్రీనివాసులు, ఐటి కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

అన్యాయాలు, అక్రమాలకు
చరమగీతం పలికే ఆయుధమే

# డిజిటల్ బుక్




## ప్రతి కార్యకర్త మొబైల్‌లో డిజిటల్ బుక్ యాప్ ఉండాలి: వైఎస్ఆర్ సీపీ

అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం సెప్టెంబర్ 27 : అన్యాయాలు, అక్రమాలకు చమరగీతం పలికే ఆయుధంగా వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ తీసుకువచ్చిన డిజిటల్ బుక్ మారుతుందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథరెడ్డి , హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి లు పేర్కొన్నారు. శనివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణలో శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమరనాథరెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో నాయకులు ప్రసంగించారు.

**అన్యాయాలకు గురైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు న్యాయ బాసటగా డిజిటల్ బుక్: గడికోట శ్రీకాంత్ రెడ్డి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, రాజకీయ వేధింపులకు సరైన న్యాయపూర్వక పోరాటం సాగించేందుకు డిజిటల్ బుక్ ఓ శక్తివంతమైన ఆయుధంగా మారుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.డిజిటల్ బుక్‌ను రెండు మార్గాల్లో వినియోగించవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా https://dijitalbook.weysrcp.com, ఐవీఆర్ఎస్ ఫోన్ నెంబరు: 040-49171718 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ బుక్‌లో కార్యకర్తలు తమ అనుభవాలను, అన్యాయాలను, రాజకీయ దాడుల వివరాలను ఫోటోలు, ఆధారాలతో సహా అప్‌లోడ్ చేయవచ్చునని స్పష్టంచేశారు. అందిన ప్రతి ఫిర్యాదు డిజిటల్‌గా భద్రపరచబడు తుందని తెలిపారు.

**అధికారంలోకి రాగానే చర్యలు**

వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే, కార్యకర్తలపై కుట్రలు పన్నినవారిని చట్టపరంగా శిక్షిస్తామని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గడికోట శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి పాలన పూర్తి స్థాయి అక్రమాలకు, అరాచకాలకు నిలయంగా మారిందన్నారు. ఖాళీ భూముల ఆక్రమణలు, వ్యాపారులపై బెదిరింపులు, నిబంధనల ఉల్లంఘనలు జరుగుచున్నాయని, ప్రభుత్వ యంత్రాంగం మౌనంగా వ్యవహరించడాన్ని ఆయన ఖండించారు.ఇటీవల ఒక సామాజిక మాధ్యమ కార్యకర్తపై నమోదైన కేసు సీబీఐ దర్యాప్తుకు చేరుకోవడం, అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలకు బలాన్నిస్తోందన్నారు.అధికారులు న్యాయబద్ధంగా, నిర్భయంగా వ్యవహరించాలని,రాజకీయఒత్తిళ్లకు లోనవకుండా ప్రజలపక్షాన నిలవాలని శ్రీకాంత్ రెడ్డి హితవు పలికారు.

**ప్రతి కార్యకర్త ఫోన్‌లో 'డిజిటల్ బుక్' ఉండాలి**

ప్రతి కార్యకర్త, అభిమాని తన మొబైల్‌లో డిజిటల్ బుక్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇది కేవలం ఫిర్యాదుల పుస్తకం కాదు.. ప్రజల బాధలను వెలికి తీసి, వారికి న్యాయం కల్పించే శక్తివంతమైన మార్గదర్శకం అవుతుందని శ్రీకాంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.

**ప్రజావ్యతిరేక విధానాలను మానక పోతే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు: వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి**

వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నేడు డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాధ రెడ్డి అన్నారు.ఈ నెల 28 వ తేదీన అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాలలోనూ,29 వ తేదీన మండల కేంద్రాలలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయ న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజలు, రైతులు వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, నాయకులుపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధిస్తున్నారన్నారు. శాంతియుతంగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టుచున్నా అక్రమ కేసులు నమోదు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇలాగనే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంటే భవిష్యత్ లో మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

**డిజిటల్ బుక్ అన్యాయ బాధితులకు శ్రీరామరక్ష: హిందూపురం వైఎస్సార్సీపీ పరిశీలకుడు రమేష్ రెడ్డి**

కూటమి ప్రభుత్వ అరాచకాలకు, అక్రమాలకు, అన్యాయాలకు బలవుతున్న వారికి డిజిటల్ బుక్ శ్రీరామరక్షలా మారబోతోందని వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ పరిశీలకుడు రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ బుక్, ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రధాన ఆయుధంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు ఆక్టివిస్టులపై, పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. న్యాయస్థానాల ఆదేశాలను కూడా అవహేళన చేస్తున్న ప్రభుత్వం, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి నెట్టుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ఆస్తులే గాక, ప్రభుత్వ ఆస్తులపై కూడా కూటమి నేతలు కన్నేశారన్నారు.రాబోయే రోజులలో వైఎస్ఆర్‌సీపీ పాలన రాబోతుందని, అన్యాయాలకు కారణమైన అధికారులు, కూటమి నాయకులును చట్టం ముందు నిలబడే రోజులు దరిదాపుల్లోనే ఉన్నాయని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు సాదక్ అలీ, షబ్బీర్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్ ,సుగవాసి శ్యామ్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, చిన్నమండెం చుక్కా అంజనప్ప, ఖలీల్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి బేపారి అసద్, పట్టణ యూత్ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, ఫైరోజ్,బేపారి జబీఉల్లా ఖాన్, బాబులు,వాల్మీకిసంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, సోషియల్ మీడియా జిల్లా అధ్యక్షుడు నరేష్ స్వామి, ట్రేడ్ యూనియన్ అశోక్, మాజీ ఎంపీటిసి సగినాల శివ శంకర్, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, రాయచోటి ఎస్ సి సెల్ అధ్యక్షుడు రెడ్డెయ్య, అజ్మతుల్లా ఖాన్,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశం





పత్తికొండ టౌన్ సూర్య వాస్తవం సెప్టెంబర్ 27: ఈ రోజు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి సమావేశం కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన కర్నూలు ఏ.క్యాంప్ మై ఫర్ కాలేజ్ నందు విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు, పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సతీష్ , ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి లిపత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగారు శ్రీదేవి మాట్లాడుతూ, పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలను ఎండగట్టుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల తరఫున పోరాటం చేస్తూ రాబోయే రోజుల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా మనమంతా పనిచేయాలని చెప్పారు.

# ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నిర్వహించాలి

- వైసీపీ అనంతపురం జిల్లా లీగల్ సెల్

అనంతపురం క్రైం – సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నా సమయంలో ప్రభుత్వ రంగంలో రాష్ట్రంతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఉండాలనే సంకల్పము తో రాష్ట్రములో మొదటిగా 17 మెడికల్ కళాశాలలు పెట్టాలని కేంద్రము ద్వారా మంజూరు పొంది వాటి నిర్మాణాలను మొదలు పెట్టి దాదాపుగా 6 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి మిగిలిన 10 కళాశాలలు వివిధ దశల్లో నిర్మాణపు పనులు జరుగుతున్నా సమయంలో ప్రస్తుతం వచ్చిన కూటమి ప్రభుత్వము ఆ మెడికల్ కాలేజీలను పి పి పి ద్వారా ప్రైవేటు పరం చేయుటకు తీసుకొన్న నిర్ణయం దురదృష్టకరమని మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయకుండా రాష్ట్రంతో ఉన్నా పేద వర్గాలైన ఎస్. సి, ఎస్. టి, బి. సి, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భాద్యతగా మొత్తం 17 కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ కూటమి ప్రభుత్వం తెచ్చిన జి ఓ ను వెంటనే రద్దు చేయాలనీ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమము అనంతపురం వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ ఉమాపతి గారి ఆధ్వర్యంలో అనంతపురం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అడ్వకేట్లు అందరు కలిసి కలెక్టర్ కి వినతి పత్రమును సమర్పించడం జరిగింది.





# 'సరస్వతి' టైటిల్‌తో..

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేశారు. నిర్మాతగా, దర్శకురాలిగా మారుతున్నారు. తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ ని ప్రారంభిస్తున్నారు. ఇది చిత్రనిర్మాణ ప్రపంచంలో సరికొత్త ప్రయాణానికి నాంది పలుకుతోంది. ఈ బ్యానర్ పై తొలి చిత్రంగా 'సరస్వతి' టైటిల్‌తో.. ఆసక్తికరమైన థ్రిల్లర్ ను ఈరోజు అనౌన్స్ చేశారు. సరస్వతి టైటిల్ లో 'ఐ' అనే అక్షరం ఎరుపు రంగులో హైలైట్ చేయబడి, సినిమా ఇంటన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది.

హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ప్రకాష్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సంగీత సంచలనం థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ఎ.ఎం. ఎడ్విన్ సకే కెమెరా మ్యాన్. వెంకట్ రాజేన్ ఎడిటర్, సుధీర్ మాచర్ల ఆర్ట్ డైరెక్టర్. ప్రవీణ్ డేనియల్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. సరస్వతి గురించి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు.

**తారాగణం: వరలక్ష్మి శరత్ కుమార్, ప్రకాష్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర**

# కలెక్షన్ కింగ్

## పవర్ ఫుల్ లుక్స్



ది ప్యారడైజ్ మోస్ట్ ఎవైటెడ్ చిత్రాలలో ఒకటి, ప్రతి అప్‌డేట్ ఈ సినిమా కోసం ఎక్సయిట్మెంట్ పెంచుతుంది. ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నేచురల్ స్టార్ నాని 'జడల్' గా కనిపించడం సంచలనం సృష్టిస్తోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రంలోని ప్రతి అంశాన్ని చాలా జాగ్రత్తగా రూపొందిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ వెటరన్ స్టార్ మోహన్ బాబు 'శికంజ మాలిక్'గా ది ప్యారడైజ్‌లో పవర్ ఫుల్ విలన్ పాత్రను పోషిస్తున్నారని అనౌన్స్ చేశారు. ఇది సినిమాపై బజ్ ని మరింతగా పెంచుతుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చాలా కాలం తర్వాత లెజెండరీ మోహన్ బాబును బిగ్ స్క్రీన్ పైకి తీసుకువస్తున్నారు. పవర్ ఫుల్ విలన్ గా చూపిస్తున్నారు. ఈ పాత్ర విన్న వెంటనే మోహన్ బాబు గారిని అద్భుతంగా ఆకట్టుకుంది, వెంటనే అంగీకరించారు. తన కోసం రాసిన పాత్ర విన్న తర్వాత దర్శకుడు శ్రీకాంత్ అభిమానిగా మారిపోయారు. మోహన్‌బాబు ఐకానిక్ చారిస్మాను అద్భుతంగా ప్రజెంట్ చేస్తూ రెండు పవర్ లుక్స్ రిలీజ్ చేశారు మేకర్స్. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. మరో లుక్ లో రెట్రో అవతార్ లో సిగార్ కాలుస్తూ భుజంమీద గన్ పెట్టుకొని స్వాగ్ తో నడుచుకుంటూ వస్తున్నట్లు ప్రజంట్ చేసి లుక్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. ఈ రెండు లుక్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవర్, ఇంటెన్సిటీ, స్టైల్‌తో క్రాఫ్ట్ చేసిన ఈ పాత్రలో మోహన్‌బాబు గారి ప్రత్యేకతైన పంచ్ డైలాగ్స్, మానరిజమ్స్ ఫ్యాన్స్‌కి పండగలా ఉండబోతున్నాయి. 'డైలాగ్ కింగ్' ఇమేజ్‌కు తగిన విధంగా ఆయన మెస్మరైజ్ చేయబోతున్నారు. ఎస్-ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది. ది ప్యారడైజ్ ఇండియన్ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునే పాన్-వరల్డ్ స్పెక్టకిల్‌గా నిలవనుంది.

**తారాగణం: నాని, మోహన్ బాబు, రాఘవ్ జుయల్**

# ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా..

## "ఐ-ర్యాంప్"



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "ఐ-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "ఐ-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వేహించారు. రచయిత రవి మాట్లాడుతూ సినిమాలో హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులకు బాధగా అనిపిస్తుంది. కానీ ఈ సినిమా హీరో ఎంత స్ట్రగుల్ అయితే ప్రేక్షకులు అంత ఎంటర్ టైన్ అవుతారు. అక్టోబర్ 18న మనం ఆ ఎంటర్ టైన్ మెంట్ థియేటర్స్ లో చూడబోతున్నాం అన్నారు. డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ కిరణ్ అన్న చేసిన మీటర్ మూవీ టైమ్ లో కె ర్యాంప్ కథ చెప్పాను. క మూవీ తర్వాత ఆయన ప్రాజెక్ట్ ఓకే చేశారు. ఈ సినిమా ఫుల్ ఎనర్జీ, ఎంటర్ టైన్ మెంట్ తో ఉంటుంది. నువ్వు ఎంత స్క్రిప్ట్ లో రాస్తే ఎంత పర్ ఫార్మ్ చేస్తా అని కిరణ్ అన్న ఎంకరేజ్ చేసేవారు. హీరోయిన్ క్యారెక్టర్ కూడా అంతే ఎంటర్ టైనింగ్ గా ఉంటుంది. సినిమా బాగా రావాలి అని చెబుతూ నేను సినిమా కోసం ఏది కావాలన్నా ఇచ్చారు మా ప్రొడ్యూసర్స్ రాజేష్, శివ. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. నరేష్ గారికి క్యారెక్టర్ చెప్పేందుకు వెళ్లినప్పుడు భయపడ్డా. ఆయన స్క్రిప్ట్ విని తప్పకుండా చేస్తానని అన్నారు. కె ర్యాంప్ అంటే బూతు మాట కాదు. కె ర్యాంప్ అంటే కిరణ్ అబ్బవరం ర్యాంప్. అది దృష్టిలో పెట్టుకునే కథ రాశాను, సినిమా రూపొందించాను. ప్రొడ్యూసర్ రాజేష్ దండా మాట్లాడుతూ – కె ర్యాంప్ కథను నా దగ్గరకు కిరణ్ గారు పంపించారు. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. మా సంస్థలో మరో ఎంటర్ టైనర్ అని ఫిక్స్ అయ్యా. ఇలాంటి మంచి కథను నా దగ్గరకు పంపిన కిరణ్ గారికి థ్యాంక్స్. ఈ మూవీ చేస్తున్నప్పుడు నరేష్ గారు ఒక కాంప్లిమెంట్ ఇచ్చారు. నరేష్ మాకు ఒక ఫాదర్ లా సపోర్ట్ చేశారు. ఒక బ్రదర్ తో సినిమా చేసినంత హ్యాపీగా కిరణ్ గారితో మూవీ చేశా. ఆయనతో మళ్లీ మళ్లీ మూవీస్ చేయాలని అనుకుంటున్నా. ఈ దీపావళికి పోటీ ఎంత ఉన్నా మా మూవీ సక్సెస్ మీద పూర్తి కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీని మేమంతా చూశాం. సినిమా చూస్తూ అన్ని ఏజ్ గ్రూప్స్ వాళ్లం చాలా ఎంజాయ్ చేశాం. సినిమా సక్సెస్ మీద కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ దీపావళికి థియేటర్స్ కు వచ్చే అన్ని వర్గాల ప్రేక్షకులను కె ర్యాంప్ ఎంటర్ టైన్ చేస్తుంది. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఇది. మా టీమ్ అంతా బాగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వల్లే సెట్స్ లో ఎంతో కంఫర్ట్ గా షూటింగ్ చేశాం. కథలో ఉన్న ఫన్ ను సెట్స్ లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్ కు వెళ్లిన వైబ్ కలిగింది. నాతో ఈ మూవీ చేసిన ప్రొడ్యూసర్స్, రాజేశ్, శివ గారికి థ్యాంక్స్. హీరోయిన్ యుక్తికి హీరోతో ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉన్న క్యారెక్టర్ ఉంది. తన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీలో నేను చిల్లరగా ఉంటా, యుక్తి క్యారెక్టర్ పిచ్చిది. వీళ్లిద్దరు కలిస్తే ఎంత ఫన్ క్రియేట్ అవుతుందో థియేటర్స్ లో చూస్తారు. ప్రమోషనల్ కంటెంట్ లో ఇప్పటికే మీరు చూసి ఉంటారు. ఇలాంటి పిచ్చి గర్ల్ ఫ్రెండ్ ఉంటే మీకు కూడా బూతులు వస్తాయి. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ తో నా మూడో చిత్రమిది. ఎస్ఆర్ కల్యాణమండపం, వినరో భాగ్యము విష్ణు కథ తర్వాత కె ర్యాంప్ చేస్తున్నాడు. ఆర్ఆర్ తో మూవీ చూశాక చాలా హ్యాపీగా ఫీలయ్యా. నరేష్ గారు, సాయి కుమార్ గారు..ఇలా మా ఆర్టిస్టులంతా సెట్ లోకి రాగానే ఒక సూపర్ హిట్ మూవీకి వర్క్ చేస్తున్నామనే ఫీల్ తో షూటింగ్ చేశాం. నరేష్ గారు ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. మా జైన్స్ నాని మహేశ్ ఫ్యాన్, నేను పవన్ కల్యాణ్ ఫ్యాన్. ఈ ఇద్దరు ఫ్యాన్స్ మధ్య ఉండే వార్ చాలా స్పెషల్. మళ్లీ వాళ్లే మంచి ఫ్రెండ్స్ అవుతారు. అలా నేను జైన్స్ నాని ఫ్రెండ్స్ అయ్యాం. తను కథ చెబుతున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. ఈ జర్నీలో నాని నాకొక బ్రదర్ అయ్యాడు. అతన్ని చూస్తేనే నవ్వొస్తుంది. కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో మూవీ చేసి ఒక వైబ్ క్రియేట్ చేయాలి అనుకున్నాం. అలాగే సినిమా చేశాం. ఈ చిత్రంలో కుమార్ క్యారెక్టర్ ప్లే చేసేప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఒకట్రెండు డైలాగ్స్ చూసి సినిమాపై అభిప్రాయానికి రాకండి. నా మూవీ ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది అది నా గ్యారెంటీ. ఎక్కడా ఇబ్బంది పడరు. డబ్బున్న కుర్రాడు జాలీ లైఫ్ గడపాలని అనుకుంటాడు. ఒక క్రేజ్ క్రియేట్ చేసేందుకే ఆ ఎలిమెంట్ ను ప్రమోట్ చేస్తున్నాం. పండుగ నాలుగు రోజులు వస్తుంది. ఫ్యామిలీతో కలిసి చూసి కె ర్యాంప్ మూవీని ఎంజాయ్ చేస్తారు. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, వెంకీ, రెడీ..ఇలాంటి ఎంటర్ టైనర్స్ లా మా కె ర్యాంప్ చిత్రాన్ని రిపీటెడ్ గా చూడాలని అనుకుంటారు. గత దీపావళికి అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. ఈ సారి మా కె ర్యాంప్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంతో మీకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ దక్కుతుంది. నేను మాటిస్తున్నా. అన్నారు.

నటీనటులు – కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా, నరేష్,సాయి కుమార్,వెన్నెల కిషోర్ తదితరులు



**ఫైనల్లో భారత్, పాకిస్తాన్ ఢీ నేడు**
**జోరుమీదున్న టీమ్ ఇండియా**
**రాత్రి 8 నుంచి సోనీస్పోర్ట్స్‌లో..**

# ఆసియా సవాల్



**ఆసియా కప్ భారత్, పాకిస్తాన్ సవాల్‌గా మారింది. గ్రూప్, సూపర్4 దశల్లో తలపడిన దాయాదులు.. ముచ్చటగా మూడోసారి టైటిల్ పోరులోనూ ఢీకొడుతున్నాయి. అజేయ రికార్డుతో టీమ్ ఇండియా జోరుమీదుండగా.. పాకిస్తాన్ ప్రతీకార విజయం కోసం ఎదురుచూస్తోంది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాక్ పోటీపడటం ఇదే తొలిసారి.**

ఆసియా కప్ ఆఖరు ఘట్టానికి చేరుకుంది. టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీపడగా.. అంతిమంగా టైటిల్ పోరుకు రెండు జట్లు చేరుకున్నాయి. నిలకడగా విజయాలు సాధిస్తూ భారత్ అలవోకగా ఫైనల్‌కు చేరుకోగా.. నిలకడలేమి ఆటతీరుతో పాకిస్తాన్ తుది పోరుకు చేరుకుంది. అజేయ రికార్డుతో టైటిల్ నిలుపుకునేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోండగా.. ఆసియా కప్ టైటిల్‌తో భారత్ చేతిలో ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని పాకిస్తాన్ చూస్తోంది. భీకర బ్యాటింగ్, స్పిన్ మాయతో నేడు ఫైనల్లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. అనిశ్చితికి మారుపేరు పాకిస్తాన్ నేడు ఏం చేస్తుందో చూడాలి. భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్ నేడు రాత్రి 8 గంటలకు ఆరంభం. సోనీస్పోర్ట్స్‌లో మ్యాచ్ ప్రసారం కానుంది.

## తుది జట్లు (అంచనా)

**భారత్:** అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్, శివం దూబె, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జశ్‌ప్రీత్ బుమ్రా.

**పాకిస్తాన్:** ఫర్మాన్, ఫకర్ జమాన్, సయీం ఆయుబ్, హుస్సేన్ తలట్, మహ్మద్ నవాజ్, సల్మాన్ ఆఘా, ఫహీం అష్రాఫ్, మహ్మద్ హారీశ్, షహీన్ షా అఫ్రిది, హారీశ్ రవూఫ్, అబ్రార్ అహ్మద్.

## ఫైనల్లో ఆరోసారి ఢీ

భారత్, పాకిస్తాన్ అన్ని ఫార్మాట్లలో 210 మ్యాచులు ఆడాయి. కానీ టోర్నమెంట్ ఫైనల్స్‌లో ఈ రెండు జట్లు ముఖాముఖి పోరు అరుదు. గత 40 ఏండ్లలో ఐదు అంతకంటే ఎక్కువ జట్లు పోటీపడిన టోర్నమెంట్లలో దాయాది జట్లు ఐదుసార్లు ఫైనల్లో తలపడ్డాయి. ఇందులో పాకిస్తాన్ మూడు సార్లు పైచేయి సాధించగా, భారత్ రెండు సార్లు గెలుపొందింది. 1989 వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ క్రికెట్ ఫైనల్లో, 2007 ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత్ విజయం సాధించింది. 1986, 1994 ఆస్ట్రల్-ఆసియా కప్ ఫైనల్స్ సహా 2017 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ గెలుపొందింది. భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ ఫైనల్లో తలపడటం ఇదే ప్రథమం.

## పోటీ ఇవ్వగలరా?

పాకిస్తాన్ అనిశ్చితికి మారుపేరు. 2017 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు హాట్ ఫేవరేట్‌గా వచ్చిన భారత్‌ను పాక్ అనూహ్య పంచ్ ఇచ్చింది. టైటిల్ లాంఛనమే అనుకుంటే.. పాక్ లాగేసుకుపోయింది. తాజాగా ఆసియా కప్‌లోనూ భారత్ గొప్పగా రాణిస్తోంది. గ్రూప్, సూపర్4 దశల్లో భారత్ జోరు చూశాక.. ఫైనల్లో పాకిస్తాన్ అసలు పోటీదారే కాదు అనిపించటం అతిశయోక్తి కాదు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో సత్తా చాటిన ఫకర్ జమాన్ ప్రస్తుత జట్టులో కీలక ఆటగాడు. దీంతో ఫకర్ జమాన్, సల్మాన్ ఆఘా, సయీం ఆయుబ్, ఫర్హాన్‌లు ఫైనల్లో చావోరేవో తేల్చుకోవాలని అనుకుంటున్నారు. షహీన్ షా అఫ్రిది, హారీశ్ రవూఫ్, మహ్మద్ నవాజ్‌లు బంతితో పాకిస్తాన్‌కు కీలకం కానున్నారు.

## పిచ్, వాతావరణం

దుబారు పిచ్ స్పిన్‌కు అనుకూలం. పేస్ బౌలర్లకు ఆశించిన అనుకూలత ఉండదు. స్లో వికెట్‌పై భారత్ ముగ్గురు స్పిన్నర్లతో మాయ చేస్తోంది. పాకిస్తాన్ శిబిరం సహజంగా పేస్ బౌలింగ్‌పై ఆధారపడుతుంది. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత వాతావరణం ఇరు జట్ల ఆటగాళ్లకు సవాల్‌గా మారనున్నాయి. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపనుంది. రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం ఉండనుంది.

## భీకర ఫామ్‌లో భారత్

స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా వీడ్కోలుతో అభిమానుల్లో ఆసక్తి తగ్గినా.. కుర్రాళ్ల ఆటలో పస మాత్రం తగ్గలేదు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ భీకర బ్యాటింగ్ చేస్తున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 51.50 సగటుతో 309 పరుగులు బాదాడు. సూపర్4లో వరుస అర్ధ సెంచరీలతో అభిషేక్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. స్పిన్ మాయగాడు కుల్‌దీప్ యాదవ్ ప్రత్యర్థులను తిప్పేస్తున్నాడు. ఆరు మ్యాచుల్లో 9.84 సగటుతో కుల్‌దీప్ యాదవ్ 13 వికెట్లు పడగొట్టాడు. పరుగుల వేటలో అభిషేక్, వికెట్ల వేటలో కుల్‌దీప్ అగ్రస్థానాల్లో కొనసాగుతున్నారు. బ్యాటింగ్ విభాగంలో తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ సహా శుభ్‌మన్ గిల్‌లు అభిషేక్‌కు తోడుగా నిలుస్తున్నారు. బౌలింగ్ విభాగంలో అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, జశ్‌ప్రీత్ బుమ్రాలు కుల్‌దీప్‌తో కలిసి విజృంభిస్తున్నారు. ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, శివం దూబెలు దూకుడుగా ఆడుతున్నారు. బ్యాట్, బంతితో దూకుడు కొనసాగిస్తూనే.. ఫీల్డింగ్‌లో కాస్త మెరుగైతే నేడు టీమ్ ఇండియాకు ఎదురు లేదు.

# ప్రధానమైన రంగం.. పర్యాటకం

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సహించాలి : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: పర్యాటక రంగం ప్రధానమైన రంగమని, ఈ రంగాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం అయిన కడప జిల్లాలోని గండి క్షేత్రాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పర్యాటకంపై అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక దినంగా 1980లో ప్రకటించింది అన్నారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక ,ఆర్థిక రంగాల మీద పర్యాటక రంగం ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు. వివిధ దేశాలు ,రాష్ట్రాలు ,ప్రాంతాల మధ్య అనుబంధాలు పెంచడంలో పర్యాటకం పాత్ర గణనీయంగా ఉంటుందన్నారు. కడప జిల్లాలో గండికోట ,సిద్ధవటం కోట ,గండి ,ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవాలయం ,అమీన్ పీర్ దర్గా, దేవుని కడప దేవాలయం, బ్రహ్మంగారిమఠం, సంగమేశ్వర దేవస్థానం, లంకమల్ల అభయారణ్యం, పుష్పగిరి ఇలా ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి తగిన ప్రచారం ,వసతులు ప్రభుత్వం కల్పించాలని తులసి రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అతి పురాతన ఆలయం అని, పవిత్ర పాపాగ్ని నది తీరాన, శేషాచల కొండల మధ్య ప్రకృతి అందచందాలతో ఉంటుందన్నారు. ప్రతి పర్యాటక ప్రేమికుడు సందర్శించాల్సిన ప్రదేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న, బండారు వెంకటేశు ,చిన్నకోట్ల నాగరాజు,భాషా తదితరులు పాల్గొన్నారు.



# లడాఖ్ సమస్యకు పరిష్కారం చూపలేరా?



## కేంద్ర ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో అట్టుడుకుతున్న లడాఖ్ : డా. యం. సురేష్ బాబు

అనంతపురం –సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: ఆరు సంవత్సరాలుగా లడాఖ్ ప్రజలు ఎదురుచూశారు, శాంతియుతంగా ప్రదర్శనలు చేశారు, దీక్షలు చేశారు, వేడుకున్నారు. వారి డిమాండ్ ఒక్కటే లడాఖ్‌ను లడాఖ్ వాళ్లే పాలించాలి. కానీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. బుధవారం ఆ సహనం చెల్లాచెదురైంది. లేహ్ వీధులు అగ్నికి ఆహుతయ్యాయి, నలుగురు నిరసనకారులు మృతి చెందారు, డజన్ల కొద్దీ గాయపడ్డారు. 2019లో జమ్మూ కశ్మీర్ రాష్ట్ర హోదా రద్దు చేసి లడాఖ్‌ను శాసనసభ లేకుండా యూనియన్ టెరిటరీగా మార్చినప్పటి నుండి, స్థానికులు పాలనలో పూర్తిగా పక్కకు నెట్టబడ్డారు. ఉద్యోగాలు లేవు, హక్కులు లేవు, హామీలు నిలబడలేదు. ఉపాధి లేదు ఈ ఆగ్రహమే ఇప్పుడు "జెన్–జెడ్ తిరుగుబాటు"గా మారింది.

**ఉపవాసం నుంచి అగ్నికీలలు వరకు**

స్పార్క్ మరణం నుంచి వచ్చింది. రాజ్య హోదా, ఆరో షెడ్యూల్ రక్షణ కోసం దీక్ష చేస్తున్న ఇద్దరు వృద్ధులు ఈ వారం కన్నుమూశారు. దీంతో ఆగ్రహం ఆవేశాలు పెల్లుబికి యువత వీధుల్లోకి దూసుకెళ్లింది. మధ్యాహ్నం బీజేపీ కార్యాలయానికి తగులబెట్టారు, వాహనాలు తగులబెట్టారు, పోలీసుల లాఠీఛార్జ్ ఎదుర్కొన్నారు. పరిస్థితి అదుపు తప్పిందని గ్రహించిన పోలీసులు కాల్పులు జరిపారు. సాయంత్రానికి నలుగురు మరణించారు. "మాయువతను తుపాకీ బుల్లెట్లతోవారు తమ హక్కుల కోసం మాత్రమే రోడ్లపైకి వచ్చారు," అని లడాఖ్ ఏపెక్స్ బాడీకి చెందిన జిగ్మత్ పల్జోర్ అన్నారు.

**వాంగ్‌చుక్‌పై నిందలు, ఎఫ్‌సీఆర్‌ఏ రద్దు**

ప్రజల డిమాండ్లపై చర్చించడానికి బదులుగా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అస్త్రాలను ప్రముఖ పర్యావరణవేత్త హక్కుల ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ వైపు మళ్లించింది. ఆయన ప్రసంగాలు "అరబ్ స్ప్రింగ్ శైలిలో నిరసనలు" ప్రేరేపించాయని ఆరోపించింది. ఇదే సమయంలో, వాంగ్‌చుక్ స్థాపించిన లిఎస్ఈసిఎంఓఎల్ లి సంస్థకు చెందిన విదేశీ నిధుల లైసెన్స్ ను రద్దు చేసింది. కారణం: "ఆర్థిక లోపాలు", అవకతవకలు "జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమైన నిధుల బదిలీ జరిగిందని ప్రకటించారు. నిన్న బుల్లెట్లు వాడారు. ఈ రోజు పేపర్‌వర్క్ వాడుతున్నారు. లక్ష్యం ఒక్కటే సోనమ్ వాంగ్‌చుక్‌ను గొంతు కట్టేయడం అని కర్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ నాయకుడు అస్గర్ అలీ కార్బలాయి తీవ్రంగా స్పందించారు. 2019 నుంచి నిరంతరంగా లడాఖ్ ప్రజలు కోరుతున్న ప్రధాన డిమాండ్లు, లడాఖ్ పూర్తిరాష్ట్రహోదా, ఆరో షెడ్యూల్ రక్షణలు (భూమి, ఉద్యోగాలు, సంస్కృతికాపాడేందుకు). లేహ్,కర్గిల్‌కు వేరు వేరు లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ స్థానం. ఉద్యోగ ఉపాధి కల్పనకు స్థానిక పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు. లడాఖ్ జనాభాలో 90% కంటే ఎక్కువ మంది షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లోకి వస్తారు. అయినా రక్షణ లేవు. 97% అక్షరాస్యత ఉన్న, స్థానిక పట్టభద్రులలో నిరుద్యోగం జాతీయ సగటుతో పోలిస్తే రెండింతలు ఉంది. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రజాస్వామ్య హక్కులు లాక్కుంటే, సమాజంలో ఆగ్రహం తప్ప మరేమీ మిగలదు," అని వాంగ్‌చుక్ హెచ్చరించారు.

**లడాఖ్ రాజకీయ చరిత్రలో రక్తపాత దినం**

1981, 1989లో జరిగిన పోరాటాల్లో లడాఖ్ ఇప్పటికే రక్తం చిందించింది. ఇప్పుడు తాజా ఉదంతంలో నలుగురు నిరసనకారుల మృతి చెందారు, మరెందరో క్షతగాత్రుల య్యారు. "ఇది ఒక నాయకుడు లేదా ఒక గ్రూప్ విషయం కాదు. ఇది తమ భవిష్యత్తు దొంగిలించబడుతున్నదన్న కోపం," అని నిరసనకారులు తెలిపారు. మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ "కేంద్రం తప్పు విధానాలే లడాఖ్‌ను మంటల్లోకి నెట్టాయి" అని మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ నేత కరణ్ సింగ్ "ఆరో షెడ్యూల్‌లో చేర్చడం సమంజసం. ఇది భద్రతా పరంగా కూడా కీలకం" అని వ్యాఖ్యానించారు. కానీ ఢిల్లీ మాత్రం "మాబ్ హింస" అని వర్ణిస్తూ, పోలీసుల చర్యలను సమర్థించడమే చేస్తోంది. లడాఖ్ కేవలం రాష్ట్రహోదా డిమాండ్ మాత్రమే కాదు. ఇది చైనాతో భారత్ సరిహద్దు. 2020లో గల్వాన్ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి ఇక్కడ భారీ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. కానీ ఇప్పుడు ఆ భయంకర భూభాగం మరో అగ్నిని ఎదుర్కొంటోంది , స్థానిక యువత తిరుగుబాటు. "ముందు కశ్మీర్ నమ్మకాన్ని కోల్పోయారు. ఇప్పుడు లడాఖ్ కోల్పోతున్నారు," అని రాజకీయ విశ్లేషకుడు సిద్ధిక్ వాహిద్ హెచ్చరించారు. నలుగురు మరణించిన వారి మృతదేహాలను కుటుంబాలకు అప్పగించగా, లేహ్ నగరం కర్ఫ్యూలో ఉంది. దీక్షలు విరమించబడ్డాయి కానీ కోపం మాత్రం మిగిలే ఉంది. లడాఖ్‌కు రాష్ట్రహోదా ఇవ్వండి. ఆరో షెడ్యూల్ ఇప్పుడే అమలు చేయండి అన్న నినాదాలు లేహ్ వీధుల్లో కొనసాగుతున్నాయి. ప్రశ్న ఇప్పుడు ఒకటే ఎందుకు కేంద్ర ప్రభుత్వం ఇంత తాత్సారం చేస్తున్నది, లడాఖ్ నిరసనలు ఢిల్లీకి వినిపిస్తుందా? లేక మరింత రక్తం చిందితేనే చర్యలు తీసుకుంటుందా?

## వానవోలులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గోరంట్ల మండలం లోని వానవోలు పంచాయతీ వానవోలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖల మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలక్రిష్ణ చౌదరి ఆధ్వర్యంలో వానవోలు పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దిగవింటి రంగనాథ్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, స్టోర్ డీలర్ దిగవింటి రామచంద్ర వానవోలు, వానవోలు తాండా పంచాయతీ ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తల సమక్షంలో రేషన్ కార్డు లబ్ధిదారులు కు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు, ప్రతి ఒక్కరూ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలన్నారు.

# 'సూపర్ జి.ఎస్.టి'పై అవగాహన కల్పిద్దాం

## డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య



అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం సెప్టెంబర్ 27 : సూపర్ జి. ఎస్. టి -సూపర్ సేవింగ్స్ మాసోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని డి. ఎమ్. హెచ్. ఓ డాక్టర్ లక్ష్మి నరసయ్య పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరు క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల జి. ఎస్. టి ఈ నెల 22వ తేదీ ప్రధాన మంత్రి జి. ఎస్. టి తగ్గించడము వలన సాదారణ పేద, మధ్య తరగతి, అందరికి ప్రయోజనం చేకూరడం జరిగింది. ఈ నెల 25 నుండి అక్టోబర్ 19వ తేదీ వరకు నాలుగు వారాల పాటు జి. ఎస్. టి తగ్గింపుల పై జిల్లా వ్యాప్తంగా శాఖల వారీగా ప్రజల్లో జి. ఎస్. టి తగ్గింపు ప్రయోజనం తెలియపరచి చైతన్య పరచి ఆర్థికంగా పొదుపు చేసుకోవడము గురించి జాగృతి చేయాలని తెలిపారు. 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఇంటింటికి జి. ఎస్. టి. పలాలు అనే కార్యక్రమం ద్వారా 30వ తేదీ నుండి అక్టోబర్ 6వ తేదీ వరకు వ్యవసాయం, ఉద్యానవనం, ఉపాధి హామీ, ఇతర వృత్తులు పై అవగాహన, 7వ తేది నుండి 13వ తేదీ వరకు మానవ వనరులు, విద్య, ఆరోగ్యం, అభివృద్ధి సాధికారత పై అవగాహన, 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు వికాస్ విశ్వాస నమ్మకమైన అభివృద్ధి పై అవగాహన కల్పిస్తు ర్యాలీ లు, సమావేశలు, క్విజ్ పోటీలు, సెమినార్లు, వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. చివరగా 19వ తేదీ జిల్లా స్థాయి, మండల స్థాయి లలో సామూహిక దీపావళి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సూపర్ జి. ఎస్. టి. సూపర్ సేవింగ్స్ కో ఆరోగ్య శాఖ కు సంబందించిన కొన్ని రకాల కాన్సర్ మందులు పై 12%ఉన్న జి. ఎస్. టి. పూర్తి గా రద్దు చేశారు. డైగ్నోస్టిక్ కిట్స్ పై 12%నుండి 5%కు తగ్గించారు. సర్జికల్ గూడ్స్ పై 18%నుండి 12%,, లిఫెస్టైల్ మార్పు కు వినియోగించు క్రీడా పరికరాలపై కూడా 12% నుండి 5%వరకు ఆలోచన శక్తిని పెంచే ఇండోర్ గేమ్ గూడ్స్ పై కూడా 12% నుండి 5%జి. ఎస్. టి తగ్గించారు. కావున మనమందరం ప్రజా ఆరోగ్యానికి దోహదం చేసే జి. ఎస్. టి. 2.0 ప్రయోజనం లో లబ్ది పొంది పొదుపు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేద్దాం.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: దళితులకు స్మశాన వాటికకు స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని శనివారం తాసిల్దార్ మారుతి అధ్యక్షతన మండలంలోని బూదిలి గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో దళితులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రధాన రహదారికి ఆనుకొని కొంత స్మశానం ఏర్పాటు చేసుకోగా రోడ్డు విస్తరణలో స్మశానాలు తొలగించారని దీంతో ఎవరైనా చనిపోతే ఎక్కడ పూడ్చాలో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే దళితులకు స్మశాన వాటిక స్థలాన్ని చూపాలని డిమాండ్ చేశారు,ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం తదితర సమస్యలపై అధికారుల దృష్టికి తెచ్చారు,ఈ కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ మారుతి పౌర హక్కులు మరియు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు గంగాధర్, శ్రీనివాస నాయక్, దేవరకొండ ఉమాశంకర్, రామాంజనేయులు తో పాటు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, తెలుగు యువత మండల జనరల్ సెక్రెటరీ బోయ వెంకటేష్, ప్రభు శంకర్, ఈడిగ రవి కుమార్, రామచంద్ర, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ గణేష్, రెవిన్యూ సిబ్బంది వీఆర్ ఓ అశోక్, అనిల్ కుమార్,ఐసిడిఎస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## గుత్తి నూతన సీఐని కలిసిన శ్రీనివాస్ యాదవ్



గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గుత్తి పట్టణంలో నూతన సీఐ రామారావుని మర్యాదపూర్వ కంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కే మల్లికార్జున బిజె పి కార్యవర్గ సభ్యుడు మోడీ చె న్నయ్య మోహన్ కలవడం జరిగింది.

## లలిత త్రిపుర సుందరి దేవిగా రేణుక ఎల్లమ్మ దేవి




గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో గల నాగుల బావి పక్కన ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ లో ప్రత్యేకంగా అలంకరించి, ఈడిగ కులస్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను గౌడ సంఘం నాయకులు పంపిణీ చేశారు.

## ఫుట్‌బాల్ ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన గుమ్మనూరు ఈశ్వర్




గుత్తి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 27: గుత్తి ఆర్ఎస్ రైల్వే ఇన్స్టి ట్యూట్ గ్రౌండ్ నందు జరుగు తున్న ప్రేమ్ మరియు సూరి జ్ఞాపకార్థంగా జరుగుతున్నటువంటి ఫుట్ బాల్ ఫైనల్ మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా గుంతకల్లు నియోజ కవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ గేమ్స్ అనేవి మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి మంచివి అని ఫుట్బాల్ గేమ్ ఆడటం వలన ఆరోగ్యంగా ఉంటారని అలాగే ఇక్కడున్న ఆటగాళ్లు మన దేశం తరుపున కూడా ఆడాలని కోరుకుంటున్నాను అని ఆటలలో ఓటమి గెలు పులు సాధారణమే గెలిచిన వారు ఎక్కువ ఓడిన వారు తక్కువ అని కాదు గేమ్స్ లో అందరూ సమానులే అని తెలియజేశారు. గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా విన్నర్స్ టీం ఆత్మకూర్‌కు షీల్డ్ మరియు 50,000 రూపాయలు రాజా మరియు రమేష్ సహకారం తో మరియు రన్నర్స్ టీం ఎ ర్రగుంట్ల కు షీల్డ్ మరియు 25,000 వేల రూపాయలు గిరిబాబు సహకారంతో బ హుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు గుత్తి మండల తె లుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అను బంధ కమిటీ సభ్యులు,క్రీడా కారులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవం తం చేయడం జరిగింది.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )